

19 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 9 నవంబర్ 2025 పేజీలు 10


జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం

# నవీన్ యాదవ్ అవసరం

- మూడు ఏళ్ల అభివృద్ధికి నవీన్ యాదవ్ గెలుపు కీలకం
- అపోజిషన్ గెలిస్తే అభివృద్ధి కాదు
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రెస్ మీట్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : ఉపఎన్నికల నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: రాబోయే మూడు సంవత్సరాలు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం సమర్థుడు, యువకుడు, ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడు నవీన్ యాదవ్‌ను గెలిపించండి" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో

నియోజకవర్గంలోని 64 చెరువులను

## సుందర శోభితవనాలుగా తీర్చిదిద్దుతున్నాము

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభితవనాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు, మియాపూర్ లోని పటేల్ చెరువు, గుర్నాథమ్ చెరువు, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువులను నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెరువులకు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మిగతా 2లో

## శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల పాత్ర ఎంతో కీలకం

-నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్...





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగం పోలీసు విభాగం సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని,పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో కలిగిఉండాలని, బాధ్యతగా తమ విధులను నిర్వహిం చాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ సూచించారు. శనివారం పేట్లబుర్జ్‌లోని సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన సెరిమోనియల్ పరేడ్‌లో నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ఏ.ఆర్.పోలీసులనుంచి గౌరవ వందనంను స్వీకరించారు. అనంతరం వారినుద్దేశించి నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ దశాబ్దాల చరిత్రగల సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగానికి మంచి పేరు ఉందని, సిబ్బంది ఎంతో నిబద్ధత, అంకితభావంతో పని చేస్తున్నట్లు ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఇతర ఉద్యోగాలతో పోలిస్తే పోలీస్ ఉద్యోగం చాలా భిన్నంగా ఉంటుందని, కుటుంబ సభ్యులకు ప్రాధాన్యంఇస్తూ, ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ప్రతి రోజు విధిగా వ్యాయామం చేయాలని, ప్రతి ఒక్కరు సమయాన్ని వృధా చేయకుండా,నైపుణ్యాన్ని నేర్చుకోవాలన్నారు. మిగతా 2లో




## జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం

# నవీన్ యాదవ్ అవసరం

**మొదటిపేజీ తరువాయి...** నవీన్ యాదవ్ ఎందుకు? %-% జగ్గారెడ్డి వివరణ బస్తీలలో పెరిగిన యువ నాయకుడు విద్యావంతుడు, ప్రజల సమస్యలపై అవగాహన ఉన్నది. ఇప్పటికే రెండు సార్లు ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం ఉన్నది. శక్తి %ం% యుక్తి కలిగిన నాయకుడు, ప్రజల మధ్య ఉండి సేవ చేసే వ్యక్తి. మిగతా అభ్యర్థుల కంటే నవీన్ యాదవ్ సమర్థుడు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఆయన్నే ఎంపిక చేసింది" అన్నారు. అభివృద్ధి కోసం అధికార పార్టీ అవసరమని జగ్గారెడ్డి అన్నారు:

"అపోజిషన్ గెలిస్తే అభివృద్ధి జరగదు"

"అధికార పార్టీ ఎమ్మెల్యే అయితేనే ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించవచ్చు. అపోజిషన్ గెలిస్తే రాస్తారోకాలు, ధర్నాలకే పరిమితం కావాల్సి వస్తుంది"

అభివృద్ధి నిదర్శనాలు

కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్స్ వద్ద ప్రభుత్వ చౌక దుకాణాలు ఏర్పాటు చేయడం. ఇది కూడా జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంతో వచ్చిన అభివృద్ధే, బీఆర్ఎస్ ఎంఎల్ఏ 2 సంవత్సరాలు ఉన్నా అదే సమస్యను పరిష్కరించలేకపోయారు. ఇది చూస్తే అధికార పార్టీ ఎమ్మెల్యే ఉంటే ప్రజలకు ఎంత లాభం ఉంటుందో అర్థం అవుతుంది" అన్నారు.

బోరబండ ఓటర్లు ప్రత్యేక అభ్యర్థన

"బోరబండలో 40,000 ఓట్లు ఉన్నాయి. ఇవన్నీ నవీన్ యాదవ్ తరపున పడాలి. అతను గెలిస్తే అభివృద్ధి హామీ" జగ్గారెడ్డి తన వ్యక్తిగత నంబర్ కూడా ప్రకటించారు: 6301444193 ఎవరికి ఏ సమస్య ఉన్నా నన్ను నేరుగా సంప్రదించండి. బాధ్యతగా పరిష్కరించాను."

సోషియల్ మీడియా దుష్ప్రచారంపై హెచ్చరిక

కేసీఆర్ కుటుంబం నిర్వహించే సోషల్ మీడియా రూమ్స్ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపణ. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేస్తారు. యువత చూశాక నవ్వండి కానీ నమ్మి మోసపోవద్దు"

వృద్ధుల పింఛన్ పై హామీ

వృద్ధులకు రూ. 4,000 పింఛన్ అమలు కోసం ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నారు. బడ్జెట్ కేటాయింపు ప్రక్రియలో ప్రభుత్వం పని చేస్తోంది

కేటీఆర్ పై జగ్గారెడ్డి వ్యాఖ్యలు "కేటీఆర్ తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ను ఉపయోగించుకోవాలనుకుంటున్నాడు. జూబ్లీహిల్స్‌లో ఒక్క ఇంటి కూల్చివేత కూడా జరగలేదు. దీనిని బిగ్ ఇష్యూ గా చూపించడం మోసం, అభివృద్ధి కావాలంటే నవీన్ యాదవ్ గెలవాలి. ఆలోచించి ఓటేయండి అని విజ్ఞప్తి చేశారు."

## నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభితవనాలుగా తీర్చిదిద్దుతున్నాము



**మొదటిపేజీ తరువాయి...** మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కుడి కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించమని చెరువును తర్వలోనే సుందరీకరిస్తామని అన్నారు. కాలనీ వాసులు కూడా సహకరించి చెరువుల వద్ద చెత్తాచెదారం వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధి చైతన్య కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వందేమాతరం



భారత మాతకు జేజేలు దృశ్యం...

వందేమాతరం :
మాతృగీతం నీవు,
పద ములు దాటిన
ప్రేమనాదం నీవు.
తల్లి భారతి శత
వసంతాల ప్రతీక ,
సకల జనుల గుండెల్లో
స్వాతంత్ర్యం దీపిక.
బంకించంద్రు కలం
పలికిన పల్లవి,
భారత పుత్రుల
పోరాటపు నినాదం.
సుజలాం, సుఫలాం
అన్న సుమధుర
భావన,
జాతిని ఏకం చేసిన
మహాద్భుత రచన.
నీ శత జయంతి వేళ, వందనం మాతా
యుగ యుగాలు నిలిచే నీ మహత్తుకు
జేజేలు. సిహెచ్.వి. ఆర్. కె మూర్తి వనస్థలిపురం భక్త సమాజం :
వనస్థలిపురం మేజర్‌న్యూస్ః వనస్థలిపురం....

## శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల పాత్ర ఎంతో కీలకం



**మొదటిపేజీ తరువాయి...**

వృత్తిరీత్యా పోలీస్ శాఖలో వస్తున్న నూతన పోకడలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏ.ఆర్.కు చెందిన 1044 మంది ప్రత్యేకంగా పరేడ్‌ను నిర్వహించారు. అందులో ప్రధానంగా సిటీ సెక్యూరిటీ గార్డ్‌స్వాప్ట్,క్విక్ రియాక్షన్ టీమ్,సిటీ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ తదితర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. పరేడ్ అనంతరం ఏ.ఆర్. సిబ్బందితో నేరుగా నగర పోలీస్ కమీషనర్ ముచ్చటించి,వారి సాధక బాధలను అడిగితెలుసుకున్నారు. వారి పనితీరుతోపాటు క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న ఇబ్బందులను వారిని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను నగర పోలీస్ కమీషనర్ దృష్టికి తీసుకురాగా,అందుకు నగర పోలీస్ కమీషనర్ వెంటనే స్పందించి, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తగిన హామీ ఇచ్చారు. అనంతరం సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్ ప్రాంగణాన్ని నగర పోలీస్ కమీషనర్ సందర్శించి,క్రేచ్,ఆర్మ్ అండ్ అమ్మునిషన్ స్టోర్ రూమ్ ఆర్మ్స్ వర్క్ షాప్,బ్యారక్స్‌వంటి అన్ని విభాగాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం హెడ్ క్వార్టర్స్‌లోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, మెరుగైన పోలీసింగ్ కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి,,అదనపు డి.సి.పి.లు ఎన్.భాస్కర్,బి.కిష్టయ్య,టి. కరుణాకర్,డి.సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎనుముల తిరుపతి రెడ్డి కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న భూపతి రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి కూతురి వివాహ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయమార్కెట్ చైర్మన్ మధుసూదన్ రెడ్డిలు పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ఇంటింటా ప్రచారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా, కార్పొరేటర్లు సామల హేమ, ప్రసన్న లక్ష్మీ, లతో కలిసి ఎర్రగడ్డ డివిజన్ లోనీ నేతాజీ నగర్, నటరాజ్ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### వెంకటగిరిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి విస్తృత ప్రచారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తున్నందు న బిజెపి ప్రచారం జోరు పెంచింది. ఈ మేరకు యూసుఫ్ గూడా వెంకటగిరి కాలనీలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తిక చంద్రారెడ్డి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రచారంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి బిజెపిని గెలిపించాలని కోరారు. రానున్న రోజుల్లో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు రావాలంటే జూబ్లీహిల్స్ లో గెలవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలందరూ బలపరచాలని జూబ్లీహిల్స్ ఓటర్ల కు ఈ సందర్భంగా బండ కార్తిక చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చోటు సంపాదించిన ప్రజా నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి

- వెంగళరావునగర్‌లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు
- వేడుకల్లో పాల్గొని కేక్ కట్‌చేసిన నవీన్ యాదవ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ప్రజల గుండెల్లో చోటు సంపాదించిన ప్రజా నాయకుడు...రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ముందు చూపున్న నాయకుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అని జూబ్లీహిల్స్ నియోజకవ ర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ కళ్యాణ్‌నగర్‌లో నవీన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి శనివారం కేక్ కట్‌చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి దయానంద్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి సేవా ప్రేరణ, నాయకత్వ దృక్పథం, ప్రజల పట్ల ఉన్న అనురాగాన్ని కొనియాడారు. తెలంగాణకు తెలివైన నాయకత్వం ఇచ్చిన రేవంత్‌రెడ్డి దీర్ఘాయుష్మంతుడై రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు చేర్చాలని కోరుకుంటున్నామని అన్నారు.



# బెదిరిస్తే బెదరం ... చెల్లింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

- ఈనెల 15న అన్ని విద్యార్థి సంఘాలు , పార్టీలు, ఉద్యమ సంఘాలతో అఖిలపక్ష సమావేశం
- ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చుడో.. సీఎం దిగుడో తేలాలి
- బెదిరిస్తే బెదరం.. బడ్జెట్ లేదు అనే అంశాన్ని ఖండిస్తున్నాం
- 12 లక్షల 50 వేల మంది విద్యార్థుల భవిష్యత్తును తేల్చాలి
- యాజమాన్యాలు సీఎం బెదిరింపులకు భయపడవద్దు
- ఫీజులు చెల్లించడానికి కమిటీలు ఎందుకు
- బంధు ఎత్తేసిన కళాశాలలు, భవిష్యత్తులో బంద్ అంటే ఊరుకోం
- ప్రభుత్వ వైఫల్యాలను గత ప్రభుత్వంపై నెట్టేస్తే సహించం
- బిఆర్ఎస్ హయాంలో స్కాలర్షిప్లు పెండింగ్ లేవు
- రెండేళ్లలో కాంగ్రెస్ రూ. 9 వేల కోట్లు ఫీజుల పెండింగ్
- సర్టిఫికెట్లు ఇవ్వకుంటే మా నాయకులు కళాశాలలకు వస్తారు
- విద్యార్థి సంఘాలతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిన బిల్లులపై శ్వేత పత్రం విడుదల చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. 12 లక్షల 50 వేల మంది విద్యార్థులకు చెందిన రూ . 9వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి బెదిరింపులకు తల వంచి ఐదు రోజుల బందుకు స్వస్తి చెప్పిన యాజమాన్యాలు, భవిష్యత్తులో స్కాలర్షిప్ల కోసం మళ్లీ బందుకు ప్రకటనలు చేస్తే ఊరుకోమని ఆయన అన్నారు. శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో 12 యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తో కలిసి మాజీ మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో పెండింగ్ లో ఉన్న రూ. 3000 కోట్ల స్కాలర్షిప్లను తాము అధికారంలోకి రాగానే విడుదల చేశామన్నారు. కానీ ఈ రెండు సంవత్సరాల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్లను విడుదల చేయకుండా యాజమాన్యాలను వేధించటం తగదని వెల్లడించారు. ఆయా కళాశాలలో 4 లక్షల 20వేల మంది ఉద్యోగులు జీతాలు లేక కుటుంబాలు గడవని దయనీయ స్థితిలో ఉండిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల బిల్లుల విడుదలకు లేని కమిటీలు, విద్యార్థుల ఫీజుల విడుదలకు ఎందుకని ఆయన ప్రశ్నించారు. కళాశాలల యాజమాన్యాల సంఘం ఎల్బీ స్టేడియంలో ఉద్యోగులతో మీటింగ్ అని విరమించుకోవడం అనుమానాలకు తావిస్తుందన్నారు.బందును విరమించిన కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుంటే తమ నాయకులు కళాశాలలకు వస్తారని హెచ్చరించారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ఈ నెల 15న విద్యార్థులు, అన్ని రాజకీయ పక్షాలు, తెలంగాణ ఉద్యమ సంఘాలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వేముల రామకృష్ణ మాట్లాడుతూ.. బెదిరిస్తే తాము బెదరమని, ఫీజులు ఇచ్చుడో సీఎం దిగుడో తేలాలని అన్నారు. బడ్జెట్ లేదనే అంశాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి లిక్కర్ పై ఉన్న శ్రద్ధ విద్యపై లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు వెంటనే మంత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అన్ని యూనివర్సిటీలకు చెందిన విద్యార్థుల సంఘాలను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి నందగోపాల్, జూనియర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వంశీకృష్ణ, ఓయూ జేఏసీ సంజయ్, గిరిజన విద్యార్థి సంఘం పాపారావు, యూనివర్సిటీల నేతలు సంజయ్, హరికృష్ణ, గణేష్, అక్షయ్ పాల్గొన్నారు

# ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజ కవర్గం లోని ఎర్రగడ్డ డివిజన్ హేమా వతి నగర్ కు చెందిన బీఆర్ ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు.. యువకులు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువా వేసి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీలో హేమావతి నగర్ బస్తీ ప్రెసిడెంట్ బాలు, యూత్ ప్రెసిడెంట్ టింకు , సీనియర్ నాయకులు..సంజీవ్, .. విజయ్, యువ నాయకులు, దినేష్, రాజకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ నాయకత్వంలో జూబ్లీహిల్స్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాం. ఆయన గెలుపులో భాగస్వాములమై.. యువత అభివృద్ధికి కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు..పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT, UPPAL AT: L.B. NAGAR**

OS. No. 1317 OF 2025

BETWEEN: -
Mrs. Ambavaram Saraswati& Others ...Plaintiffs
AND
The Tahsildar, Medipally Mandal& another ...Defendants
To,
All Concerned ...Defendant No.2

Please take notice that, the above named Plaintiffs have filed the above suitfor declaration to declare the plaintiffs as the legal heirs of the deceasedA.V. Ramana Reddywho died on 23.03.2017 and further declare that the plaintiffs are absolute owners and possessors of the suit schedule property. The above suit is posted on 17.12.2025. if any person or persons having any objection/ interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 A.M. by person or through an advocate, failing which the matter will be decided on merits.

SUIT SCHEDULE OF PROPERTY

All that, the open Plot No.187, in Survey Nos.60,69/1, 69/2, 70, 66/1, 67, & 68, admeasuring 200 Sq.yards., or 167.2 Sq.mtrs, situated at Chengicherla village and Grampanchayath, Medipally Mandal, Boduppal Municipality, Medchal-Malkajgiri District (earlier Ghatkesar Mandal, Ranga Reddy District)., bounded by: - North:Plot No.188, South:Plot No. 186, East:30' wide Road, West:Plot No.173/Part

// BY ORDER OF THE HON'BLE COURT//
**NARSI REDDY PESARA**
ADVOCATE
4-71-18/1453, Seshadri Township,
Chengicherla, Hyderabad-92.
Cell No.9848789199.
(Counsel for the Plaintiffs)

**IN THE COURT OF THE HONBLE III ADDL JUNIOR CIVIL JUDGE-CUM- XXV ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR**

**OS. No. 517 OF 2025**

**Between:-**
Mr. Baddam Mahender Reddy & 2 Others
**...Plaintiffs**
**AND**
The Tahsildar, Gandipet Mandal & Another
**...Defendants**
**To,**
**All Concerned**
**...Defendant No.2**

Please take notice that, the above named Plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs are the only Legal heirs and successors of Late Baddam Lavanya Reddy @ A. Sridevi W/o. Mr. Baddam Mahender Reddy and D/o. Late A. Satyanarayana Reddy who died on 04.06.2019. The above suit is posted on 20.11.2025. if any person or persons having any objection/ interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 A.M. by person or through an advocate, failing which the matter will be decided on merits.

**// BY ORDER OF THE HON'BLE COURT//**
**VISHAL REDDY MUDDAM**
**RAHUL SHIVRAM MANE**
ADVOCATES
#D.No.4-6-84,
Rambagh Colony, Attapur (V),
Rajendra Nagar (M), Hyderabad-48
**Cell Nos: 9666156561, 9701219192**
EMail: Vishalreddyadvocate@gmail.com
**(Counsel for the Plaintiffs)**

# సానుభూతిపై ఆధారపడ్డ బిఆర్ఎస్ : డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఏదైనా ఓటు అడగాలంటే చేసిన అభివృద్ధి చేయాలనుకుంటున్న అభివృద్ధిని చెప్పి ఓటు అభ్యర్థిస్తారని ఇవన్నీ కాకుండా బిఆర్ ఎస్ పూర్తిగా సానుభూతి పై ఆధారపడి ఓట్లు అడుగుతూ నాటకాలాడుతున్నారని ఏఐసిసి జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి. రవి శేఖర్ రెడ్డి అన్నారు.శనివారం షేక్ పేట్ లో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ ఆయన జూబ్లీహిల్స్ గెలుపు పై బిఆర్ఎస్ ఆశలు వదులుకున్నదని ఓట్ల కోసం ఎంతకైనా దిగజారుతున్నదనానికి ఇదే ప్రత్యక్ష ఉదాహరణ అని జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞులని ఇటువంటి జిమ్మిక్కులు , నాటకాలు సాగవని , జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జండా ఎగరడం ఖాయమని కాగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో గెలువబోతున్నాడని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు. నవీన్ యాదవ్ ఉన్నత విద్యావంతుడని బి.ఆర్.ఎస్ అభ్యర్థి కి కనీస విద్యార్హత లేదని ఏదైనా వినతి పత్రం ఇస్తే చదవలేని పరిస్థితి అని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు సమావేశం లో షేక్ పేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూస బాబు రావు , బాలకృష్ణ, కంది నారాయణ రెడ్డి,గఫూర్ , గఫూర్,గురునాథ్ తదితరులు పాల్గొన్నారు

# నిమ్స్‌లో ఘనంగా రేడియోగ్రఫీ డే ఉత్సవాలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : నిజాం వైద్య విజ్ఞాన సంస్థలో ప్రపంచ రేడియోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సరిగ్గా 130 ఏండ్ల క్రిందట జర్మనీ శాస్త్రవేత్త 1895 నవంబర్ 8 న ఎక్స్ కిరణాలు కనుగొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏటా ప్రపంచ రేడియోగ్రఫీ దినోత్సవం గా ప్రకటించిందనీ, యూరోపియన్ దేశాలు అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం గా జరుపుకుంటాయనీ ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.ఎక్స్ కిరణాల ఆవిర్భావం వైద్య చరిత్ర దశ దిశను మార్చివేసిన అద్భుత సంఘటన. తొలి తరంలో ఎక్స్ కిరణాలను సంప్రదాయ ఎక్స్ రేల కోసం వాడినా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో అనేక రోగ నిర్ధారణ పరికరాలు అభివృద్ధి చెందాయన్నారు.. రోగ నిర్ధారణ అంత్యంత వేగంగానూ, ఖచ్చితత్వంతో నిర్ధారణ చేయడానికి ఎక్స్ -రే ల ఉపయోగించి చేసే పరీక్షల ద్వారా సులువు అయ్యింది అని ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నిమ్స్ రేడియో డయాగ్నోసిస్ హెడ్, సీనియర్ ప్రొఫెసర్ డా: రామ్మూర్తి ఎస్ పేర్కొన్నారు. ఎన్నో అధునాతన రోగ నిర్ధారణ యంత్ర పరికరాలు నిమ్స్ లో అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకొని నిష్ణాతులు కావాలని కోరారు. సేవా రంగంలో అవకాశం రావడం మీ అదృష్టం అని, ఏదైనా పనిని ఇష్టంగా చేయాలని, రోగులకు సేవ చెయ్యడంలో ముందు ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల మంగళూరులో జరిగిన 23 వ రేడియాలజీ నేషనల్ కాన్ఫరెన్స్ లో ప్రతిభ చూపిన నిమ్స్ విద్యార్థులను అభినందిస్తూ ధ్రువ పత్రాలను అందజేశారు..ఈ కార్యక్రమంలో మెడికల్ రేడియాలజీ ఇమేజింగ్ మరియు థెరపటిక్ టెక్నాలజీ ప్రొఫెషనల్స్ జాతీయ కౌన్సిల్ అధ్యక్షులు శిరందాస్ శ్రీనివాస్, అకడమిక్ డైరెక్టర్ దామోదర నాయుడు, తెలంగాణ రాష్ట్ర రేడియోగ్రాఫర్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. ఏ. వారిస్, ఇతర రేడియోగ్రాఫర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపిన అఖిలభారత యాదవ మహాసభ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థి పల్లాల నవీన్ యాదవ్ కు అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్రం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్ అన్నారు. శనివారం జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు యశ్వంత్ రాజు యాదవ్, మహేందర్ యాదవ్ లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో యాదవులు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అండగా నిలవాలని అన్నారు. అభ్యర్థి పై వస్తున్న నిరాధార ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనుభవం, ప్రజల సమస్యలపై అవగాహన తనకు సంపూర్ణ అవగాహన ఉన్నదని తెలిపారు. బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ వర్గాలు నవీన్ యాదవ్ కు అండగా నిలిచి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**IN THE COURT OF THE HONE'BLE IInd ADDL.SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI, AT.MALKAJGIRI**

O.S.NO. 861 OF 2025

Between:
MARUPEDDI RAJANI, W/o Late M.Raghuram, & Another ...Plaintiffs
AND
All concerned And Another ...Defendants
ALL CONCERNED

The above named plaintiffs have filed suit for declaration being Legal heirs of Late M. Raghu Ram, S/o. Late M. Jayaram Krishna Rao (deceased) is absolute owners of suit schedule properties. SCHEDULE PROPERTIES that the Open Plot No. 134, admeasuring 562.18 Sq.Yards or 469.98 Sq.Meters, in Survey Nos. 409 & 412, Situated at TPS Pushpa Town Colony of Village & Gram-Panchayat RAMPALLY Mandal, Keesara, Sub-Dist Shamirpet, Ranga Reddy District (Know Medchal-Malkajgiri District and the Plot No-38, admeasuring 300.50 Sq.Yards in Survey Nos. 55(P) and 56(P), Kompally Village, Dundigal-Gandimasamma Mandal, Medchal-Malkajgiri District,which is posted on 16-12-2025 for appearance. If any person or persons having any objection or claim may appear through person or with pleader with relevant documents if any before the above court at 10:30 A.M. on 16-12-2025or else the matter will be decided exparty.

//By order of the court//
Sd/- **(M.ANILKUMAR),** Advocate
H.No.2-237/1,Plot No. 111, Opp. Samrat cold Storage, Shiva Shankar Colony,Kuntloor, Hayath Nagar, R.R.Dist-501505.
Mob:- 9949467233.

**IN THE COURT OF THE HONOURABLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT :: AT :: HYDERABAD**

O.S. No. 4395 OF 2025

BETWEEN:
01) Smt SINGARAPU VENKATA LAXMI W/o. Late Singarapu Veeresham 02) Sri SINGARAPU VEERENDER S/o. Late Singarapu Veeresham 03) Smt DEBBAD SUGEETHA W/o. Sri D Vinay Kumar & D/o. Late Singarapu Veeresham 04) Sri SINGARAPU SRINIVAS S/o. Late Singarapu Veeresham ..Plaintiffs
AND
01) The Tahsildar Amberpet Mandal, 02) All Concerned ..Defendants
To
Whom Soever it may concern/All Concerned

Whereas, the above Plaintiffs 1 to 4 have instituted above suit against Defendants 1 & 2 including All concerned for Declaration to declare them as legal heirs/family members of deceased Late Singarapu Veeresham (Husband of Plaintiff No 1 and father of Plaintiffs 2 to 4) who had expired on 18/08/2025, if anybody have any objections in this regard and you may appear in the above Court on 26.11.2025 at 10.30 'O'clock either in person or through an Advocate failing which the matter will be decided on merits in your absence as per law.

Take Notice that in default of your appearance on the day above mentioned the suit be heard and determined in your absence.

"BY ORDER OF THE HON.'BLE COURT"
**SUNIL KUMAR TADIKONDA,**
Advocate,
Off at A 207 Gokuldham Apts H No 3-4-791, Adj C C Shroff Hospital Barkatpura to Kacheguda Road Hyderabad 27.
Cell:9848066802 Counsel for the Plaintiffs

# జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

**- ఎన్నికల తర్వాత ఏర్పాటు చేస్తామన్న మంత్రి పొంగులేటి  - పొంగులేటి సమక్షంలో బిజేపి, బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక**



హైదరాబాద్,మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సమీకృత గురుకుల పాఠశాలల(ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్) పథకంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఒక పాఠశాలను మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్ కార్మికనగర్‌లో శనివారం సాయింత్రం జరిగిన కార్యక్రమంలో రెహమత్ నగర్ డివిజన్ భారతీయ జనతా యువమోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిఆర్ఎస్ డివిజన్ సెక్రెటరీ ఇబ్రహీం వందలాది మంది తమ అనుచరులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ కండువాలు కప్పి వీరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కులం లేదా వర్గ విభజనలకు అతీతంగా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొత్త రెసిడెన్షియల్ పాఠశాలను ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంద న్నారు.రూ.200 కోట్ల రూపాయిలు ఖర్చయ్యే ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఉంటాయి, ఇవి సాధారణంగా 20-25 ఎకరాల విస్తీర్ణంలో ఉంటాయని ఇప్పటికే రాష్ట్రంలో 78 పాఠశాలలకు ఆమోదం లభించిందని ఆయన తెలిపారు. తాజాగా పేదలు, అన్నివర్గాల ప్రజలు అధికంగా ఉండే ఈ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల తర్వాత కనీసం 15 ఎకరాల విస్తీర్ణంలో ఈ సమీకృత గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను ఈ పాఠశాలలు అందిస్తాయని ఆయన తెలిపారు.పేరుకు మాత్రమే జూబ్లీహిల్స్ నియోజకవర్గం పేరు ఉందని వాస్తవానికి ఈ నియోజకవర్గంలో పేదలు, నిరుపేదలే ఎక్కువ శాతంలో ఉన్నారని వీరి బాగోగులను గత ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని విద్య, వైద్యం గురించి ఆలోచన కూడా చేయలేదని మంత్రి పొంగులేటి అన్నారు.కేవలం ఒక్కరోజు మాత్రమే ప్రచారాలకు మిగిలిఉందని, ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, యువరక్తం పనితీరు ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పాలని సూచించారు. గత ప్రభుత్వం 8.19లక్షల కోట్ల రూపాయిలను అప్పుగా ఇచ్చిందని అయినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆపలేదని అన్నారు. ప్రజల కష్టాన్ని దోచిన బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాల న్నారు.16 లక్షల రేషన్ కార్డులు, 14 లక్షల మంది పేర్లను కొత్తగా చేర్చడం, 62 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడం తమ ప్రభుత్వ విజయాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కేసీఆర్‌తో పాటు లక్షకోట్ల అవినీతికి పాల్పడిన హరీష్‌రావు మళ్లీ పాడిందే పాటరా.అన్నట్లు పనికిమాలిన విమర్శలు చేస్తున్నారని పొంగులేటి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయానికి రావడం లేదన్న ఆరోపణను తిప్పికొడుతూ గతంలో ఎమ్మెల్యే ఎంపీలకు కూడా సచివాల యంలోకి రానివ్వని బిఆర్ఎస్ వారికి ఇప్పుడేం జరుగుతుందో తెలియడం లేదని, ఇప్పటికైనా మామా అల్లుల్లు ఫాంహౌస్‌లు దాటి రావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు శంకర్‌నాయిక్,బల్మూరి వెంకట్, సిఎన్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ లక్ష్య సాధనకు కృషి చేయాలి : కార్పొరేటర్ గున్నాల సునీత చంద్ర శేఖర్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి, ఇష్టపడి తాము కృషి చేస్తూ తాము ఎంచుకున్న రంగంలో మంచి ఫలితాలు సాధించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్ర శేఖర్ యాదవ్ ఆకాంక్షించారు. మేధావి జూనియర్ కళాశాల యజమాన్యం ఆధ్వ ర్యంలో మౌలాలిలోని ఎంఎస్ ఆర్ కన్వెన్ష న్స్ ఎస్వీ నగర్ లో నిర్వహించిన కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లా డుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. చిన్న వయస్సు లోనే సిగరెట్లు, మద్యం, డ్రగ్స్, గంజాయి లాంటి వ్యసనాల జోలికి వెళ్లకుండా మీరు ఎంచుకున్న లక్ష్య సాధనపై దృష్టి సారించా లని సూచించారు. మీరు విద్యలో, ఆటలలో విజేతలుగా ఎదగాలని, ఉద్యోగం సంపాదిం చిన తరువాత మీకు వీలైతే సమాజ సేవకు కొంత సమయం కేటాయించాలన్నారు. మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను. నీకు విద్య బోధి స్తున్న గురువులను. ప్రతి దినం గౌరవించడం నేర్చుకోవాలని ఆమె విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, మోమెంటోలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మేధావి జూనియర్ కాలేజ్ యజమాన్యం, కరస్పాం డెంట్ సోమ రవికు మార్, సోమ స్రవంతి, పద్మావతి టీచర్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధికై తండ్రి పోరాటం, తల్లి గెలుపుకై తనయుడి ఆరాటం

**తల్లిని గెలిపించుకునేందుకు షేక్ పేట్ డివిజన్ లో తనయుడు ఇంటింటి ప్రచారం**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తన తల్లి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ నీ గెలిపించుకోవడానికి వారి తనయుడు మాగంటి వాత్సల్య నాథ్ శనివారం షేక్ పేట డివిజన్ లోనీ బీజేఆర్ నగర్ - ఫిలిం నగర్ లో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ గారి సతీమణి అయేషా గారితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో మాకు న్యాయం జరిగింది

**- ఆర్ఎస్ఎంఏ కమిటీ సభ్యులు**



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. తాము ఎదుర్కుంటున్న సమస్య లకు పరిష్కారం కోరుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించిన వెంటనే ఆహా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో భవిష్యత్తులో మాకు ఎంతో లబ్ధిచేకురే అవకాషం ఉంటుందని గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల మెనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఆర్ఎస్ఎంఏ ) కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ప్రొఫేషనల్ ట్యాక్స్ అలాగే ట్రేడ్ లైసెన్స్‌ల విషయంలో ప్రైవేట్ పాఠశాల మేనజ్‌మెంట్ ఎంతో కాలంగా ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలకు పరిష్కారం కోరుతూ అసోసియోషన్ ప్రతినిధుల బృందం శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత శాఖ ఉన్నత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి మా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో. రానున్న రోజులు ప్రైవేట్ పాఠశాలలకు ఇంకొంత మేలు జరిగే అవకాశం ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియోషన్ అధ్యక్ష్యులు అగస్టీన్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సభ్యులు ఖాజా ఖుత్బుద్దీన్, యంఎస్.ప్రసాద్, ఆసిఫ్ అలీ, దస్తగిరి ఖాన్, శ్రీకాంత్ రాజు, ఎల్.సుధాకర్, యంఆర్.దేవ ప్రసాద్, ఎస్వీ.రమణ పాల్గొన్నారు.

# నవవిధ భక్తిరస ఆవిష్కృతం- భక్తామృతం నృత్యప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : శ్రీమద్భాగవత కాలాతీత జ్ఞానం, హిందూ పురాణాల ప్రసిద్ధ కథలు, పాత్రల ద్వారా తొమ్మిది శాస్త్రీయ మార్గాల నవవిధ భక్తి రూపక ప్రదర్శన కళ్లకుకట్టినట్లు ఆవిష్కృతం చేసింది. భక్తామృతం శాస్త్రీయ నృత్య రూపక ప్రదర్శన ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాకృతిజ్ ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ప్రముఖ నాట్య గురువు డా. సుజాత, సుప్రజ సుందరరాజన్ నృత్యదర్శకత్వంలో ఎస్.జనకవల్లి నేతృత్వంలో నవవిధ భక్తిరూపాలు లక్ష్మీ పాదసేవం, పృథు అర్చన , ప్రహ్లాద స్మరణం, బలిచక్రవర్తి ఆత్మనివేదనము, హనుమాన్ దాస్యం, గోపిక కీర్తనమ్, కళింగ నర్తన శ్రవణం, అక్రూర వందనం, అర్జున సఖ్యంలతో ప్రదర్శన అద్భుతంగా సాగింది. తొమ్మిది విధానాల భక్తి ప్రతీమార్గం ప్రత్యేకమైనదైనా చివరికి పవిత్ర సత్యానికి ఎలా దారితీస్తుందో ఈ భక్తామృతం నృత్యప్రదర్శన ద్వారా తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎల్ఐసి జోనల్ మేనేజర్ పునీత్ కుమార్, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, నాట్య గురువు ఎస్ పి భారతి, సికింద్రాబాద్ ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షుడు డాక్టర్ సహదేవ దాస,
సంచలనా మరియు డ్యాన్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ పద్మ కళ్యాణ్ పాల్గొని కళాకారులను అభినందించారు. ఎంతో అద్భుతంగా రూపక ప్రదర్శనను ప్రదర్శించారని కీర్తించారు.

# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో చర్చ్ గాగిల్లాపూర్ నివాసులు గాలి విజయ్ భాస్కర్ రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాలి విజయ్ భాస్కర్ రెడ్డికి నూతన గృహ ప్రవేశ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జయరాజ్ రెడ్డి, నాయకులు స్లీవా రెడ్డి, సతీష్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మురళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 13న 'ప్రాణధార' కథానిక సంపుటి ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డాక్టర్ అంబల్ల జనార్ధన్ రచించిన 'ప్రాణధార' కథానిక సంపుటి ఆవిష్కరణ మహోత్సవం ఈనెల 13న సా.5గం.లకు త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నారు.కూర చిదంబరం(కీర్తిపురస్కార గ్రహీత, సభాధ్యక్షులు), పిల్లలమర్రి రాములు(తెలుగు శాఖ అధ్యక్షులు ,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ),గానసభ అధ్యక్షుడు కళావీఎస్ జనార్ధనమూర్తి, కవి డాక్టర్ రాధాశ్రీ -అతిథులుగా హాజరవుతున్నారు.'మానస'అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్రరావు, ఉపాధ్యక్షులు డా.లలిత వాణి, కార్యదర్శి రఘుశ్రీ, సమావేశ కర్త కోకా భవాని-ఈవేడుకను నిర్వహిస్తున్నారు. ఈమేరకు కవి రఘుశ్రీ ఈ వివరాలను తెలిపారు.

# దేశ సంస్కృతి - సంప్రదాయాలకు ప్రతీకలు చేనేత వస్త్రాలు

▶▶ చేనేత వస్త్రాలతోనే మగువలకు అందం - పురుషుల హుందాతనం ▶▶ చేనేత వస్త్రాలను దరిద్దాం - కార్మికుల పురోభివృద్ధికి సహకరిద్దాం

▶▶ ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃదేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు చేనేత వస్త్రాలు. చేనేత వస్త్రాలతోనే మగువల అందం, పురుషుల హుందాతనం ఉట్టి పడుతుందని అలాంటి చేనేత వస్త్రాలను దరించడం ద్వారా చేనేత కార్మికుల పురోభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ( ఎగ్జిబిషన్ ) అధ్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు అన్నారు. ఆరోగ్యంతో పాటు హుందాతనం ఉట్టి పడే చేనేత వస్త్రాలను వినియోగదారులు ఆదరించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వనస్థలిపురంలోని హుడా కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) కు వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తుందని వారు తెలిపారు. వినియోగదారుల కోరిక మేరకు వనస్థలిపురం లోని హుడా కమ్యూనిటీ గ్రౌండ్‌లో మరి కొద్ది రోజులు మాత్రమే ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, కొండపల్లి బొమ్మలు ఉత్పత్తి ధరలకే ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ అధ్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు.



# రాంనగర్ రోడ్డు ప్రారంభం!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃసాగర్‌లాల్ హాస్పటల్ నుండి బంధన్ ఫంక్షన్ హాల్(రాంనగర్) వరకు సుమారు కోటి రూపాయల వ్యయంతో నూతన రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ , ముఠాజైసింహను బొమ్మలగుడి వద్ద ఘనంగా సత్కరించారు. రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ ఆధ్వరలో ఈ వేడుక జరిగింది.మన్నె దామోదర్ రెడ్డి, ముచ్చకుర్తి ప్రభాకర్, ముదిగొండ మురళి, గోకనవీన్, కళ్యాణ్ నాయక్, దీన్ దయాల్‌రెడ్డి, బస్తీవాసులు రెహాన్ ఖాన్, శ్రావణ్, ప్రవీణ్, ఎస్.వెంకటేశ్వర్,రమేశ్, జబ్బర్‌బాయ్, సిలువేరు వెంకటేశ్, వెంకటేవ్ మాదిగ, ఎర్రం శేఖర్, మల్లేశ్ యాదవ్, జ్ఞానేశ్వర్ గౌడ్, టీవీరాజు,జి.శ్రీనివాస్, కొండమడుగు మధు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్'తో పేదలకు భరోసా : ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : పేదల కష్టనష్టాల్లో సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలుస్తూ వారికి పూర్తి భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సీఎం సహాయనిధి పథకంతో కార్పొరేట్ వైద్యాన్ని పేదలు పొందేలా ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 30 మందికి సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.11,73,000/- పదకొండు లక్షల డెబ్బై మూడు వేల రూపాయల ఆర్థిక సాయం నిధుల చెక్కులను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాస్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శనివారం తన నివాసంలో లబ్ధిదారులకు అందించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా తమ సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, వారి అవసరాలకు తగ్గట్టుగా పథకాల ద్వారా అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి ఆపన్నహస్తం లా ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్,సైదేశ్వర్, కావూరి అనిల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్నంగా వనభోజనాలు!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ప్యారడైజ్,నివి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో వినూత్నంగా వనభోజన కార్యక్రమం నిర్వహించారు.గాంధీనగర్ డివిజన్‌తో ఏర్పాటుచేసిన మహిళల ఉచిత కట్టు ,మగ్గం, బ్యూటీషియన్-శిక్షణ పొందుతున్న మహిళలు ఈ వనభోజనాల్లో పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ పాల్గొని మహిళల సాధికారిత,స్నేహం, ప్రతిభను కొనియాడారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు-రజిత, సారిక మంజుల, విద్య, సంగీత, జ్యోతి, ప్రతిమ, టీచర్లు లత-టైలరింగ్, బ్యూటీషియన్ టీచర్‌ప్రియాంక, మగ్గం టీచర్ రజిత పాల్గొన్నారు.

## డివిజన్ పరిధిలోని ప్రతి బస్తి, కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి - కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోనీ న్యూ పద్మ నగర్ కాలనీ లో 10 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాలనీ వాసులు తో కలిసి పరిశీలించిన చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల నాణ్యతా విషయంలో రాజీ పడకుండా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, రానున్న కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చంపాపేట్ డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. చంపాపేట్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు



వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మల్లయ్య, హంసరం చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణ సాధకుడు.. 'సీఎం రేవంత్ రెడ్డి' : వెంకటేష్ యాదవ్

**-జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు....రేవంత్ అన్నకు పుట్టినరోజు కానుక**

**- మల్కాజిగిరిలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ పునర్నిర్మాణ సాధకుడు సీఎం రేవంత్రె రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తూముట్ల.వెంకటేష్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో కేక్ కట్ చేసి తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56 వ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించా రు. హ్యాపీ బర్త్ డే రేవంత్ అన్న అంటూ విషెష్ తెలియజేశారు.అనంతరం తూముట్ల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నా రు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మేరకు 20 నెలల పాలన లోనే ఆరు గ్యారెం టీ లను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. మౌలాలి, మల్కాజిగిరి, ఆనంద్ బాగ్,గౌతంనగర్ డివి జన్ ల అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, జీడి.సంపత్ గౌడ్, నోరి సత్యమూర్తి, వైనాల ప్రవీణ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను విజయవంతంగా కొనసాగిస్తు న్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదినోత్స వ శు భాకాంక్షలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరో పదేళ్లు తన సేవలు అందజేయాలని వారు ఆకాంక్షించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అందరినీ కలుపుకొని పోయి దొరల పాలన విముక్తి కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్నారు. దొరల అహంకారాన్ని పేద ప్రజల అణిచివేతకు మధ్యలో జరిగిన పోరా టానికి రేవంత్ రెడ్డి నాయకత్వం వహించి ప్రజా తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ డంలో తనకు తానే సాటి అని నిరూపించుకు న్నారని కొనియాడారు. తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రేవంత్ రెడ్డి అన్న ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి



పోయే విధంగా పనులు చేస్తున్నారని సన్నబియ్యం, రేషన్ కార్డులు మంజూరు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సుప్రయాణం, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల వరకు జీరో బిల్ , రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు తదితర సంక్షేమ పథకాలను వారు వివరించారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 11న జరగబోయే జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందభీ మోగించబోతుం దని, ఇది జూబ్లీహిల్స్ ప్రజలు రేవంత్ రెడ్డికి ఇచ్చే పుట్టినరోజు కానుకగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ ఎస్ ఆర్ ప్రసాద్, పిట్టల శ్రీనివాస్, ఇందిరా చంద్రశేఖర్, బాబు,సత్యనారాయణ, పిట్టల నాగరాజు, సంతోష్ రాందాస్ ముది రాజ్, దేవదాస్, సత్యనారాయణ, అలీ, హమీద్, ఫరూక్, మైముదాబేగం, షకీల్, సయ్యద్ మబ్బు, ఫరీద్, ఆశ, ఆగమయ్య, కొండగౌడ్, బ్రహ్మయ్య, సిరిగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిడ్డ నవీన్ యాదవ్‌కు సంపూర్ణ మద్దతు

▸▸ జూబ్లిహిల్స్ ప్రజల చూపు నవీన్ యాదవ్ వైపు ▸▸ బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జూబ్లి హిల్స్ ఉప ఎన్నికలలో బిసి బిడ్డ నవీన్ యాదవ్‌కు బిసి జన చైతన్య వేదిక సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. జూబ్లి హిల్స్ ఎన్నికల్లో ప్రజలకు సేవ చేసే యువ నాయకుడు నవీన్ యాదవ్‌కు ఓటు ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకోవాలన్నారు. ప్రజా సేవకుడు అనునిత్యం జూబ్లి హిల్స్ నియోజకవర్గం ప్రజల్లో ఉంటూ ఎవరికి కష్టం వచ్చినా అక్కున చేర్చుకొని నేనున్నానని ముందుకు వచ్చి ఆదుకొని ప్రజల హృదయాలలో ప్రత్యేకమైన అభిమానాన్ని సంపాదించుకున్న నిజమైన ప్రజా సేవకుడు నవీన్ యాదవ్ అన్నారు. నవీన్ యాదవ్‌కు బిసి జన చైతన్య వేదిక సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. జూబ్లి హిల్స్ లో ఎన్నికల్లో బడుగు బలహీనవర్గాలకు – ఆదిపత్య భావజాలానికి మధ్య జరుగుతున్న ఎన్నిక అన్నారు. తెలంగాణ బహుజన సమాజం రాజకీయంగా గెలవాలని, ఈ రాజకీయ పార్టీలు ఎన్నికుట్రలు చేసినా జూబ్లిహిల్స్ నియోజకవర్గం ఓటర్లు చలా తెలివైన వాళ్లని, తెలంగాణ మొత్తం జూబ్లిహిల్స్ ఎన్నిక వైపు చూస్తుందని ఈ సందర్భంగా అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. జూబ్లిహిల్స్ ఓటర్లు తెలంగాణ చరిత్రలో నిలవాల్సిన మంచి చారిత్రక అవకాశం వచ్చిందన్నారు. అందుకోసం ప్రజలంతా తమ అమూల్య మైన ఓటును బిసి బిడ్డ, యువ నాయకుడు నవీన్ యాదవ్‌కు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించుకోవాలని కోరారు. బిసి ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఓటర్లుగా తెలంగాణ రాజకీయ చరిత్రలో జూబ్లిహిల్స్ ఓటర్లు నిలవాలని ఈ అవకాశాన్ని ఓటర్లు సంపూర్ణంగా వినియోగించుకుంటారని అజయ్ కుమార్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అంజియాదవ్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున భక్త సమాజం బ్రోచర్ ఆవిష్కరణ

శివ గురు స్వామి సతీష్‌కుమార్ గౌడ్ ఆధ్యాత్మిక సేవలను కొనియాడిన ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో జరుగుతున్న శివ స్వాముల దీక్ష కార్యక్రమాల బ్రోచర్ ను భక్తసమాజం అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర శివ స్వాముల అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ శివ గురు స్వామి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. మంచి సమాజ నిర్మాణం కోసం, శివ తత్వాన్ని విశ్వ వ్యాప్తం చేయడం కోసం శివ గురు స్వామి సతీష్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి అన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, భవానీ స్వాములకు నిత్య అన్నదానం చేయడంతో పాటు వారికి వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తు ఆద్యాత్మిక కార్యక్రమాలు విస్తృతం చేయడం హర్షణీయమని కొనియాడారు.

## త్యాగరాయ గాన సభలో కౌలె జగన్నాథంకు ఘన సత్కారం

జగన్నాదంను సత్కరించిన స్వరాంజలి నిర్వాహకులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ స్వరాంజలి మ్యూజికల్ ఈవెంట్స్ వారి పూసింది పూసింది పున్నాగ శీర్షికతో తెలుగు, హిందీ సంగీత విభావరి కార్యక్రమం త్యాగరాయ గాన సభ కళా దీక్షితులు హాల్ లో స్వరాంజలి అధినేత, ఆర్గనైజర్, సింగర్ సుశీలమ్మ అవార్డు, విజయనిర్మల అవార్డు గ్రహీత శోభారాణి ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ కార్యక్రమం జరిగింది. నిర్వాహకుల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదంను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. విజయనిర్మల అవార్డు గ్రహీత, గాయని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డ్ గ్రహీత వ్యాఖ్యతగా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారని, వారిని తెలంగాణలో జరుగు మ్యూజికల్ ఈవెంట్స్‌లో మ్యారేజ్ ఫంక్షన్స్‌లో వారి టీంతో ప్రోగ్రామ్స్ చేసి తెలుగు సంప్రదాయ వెలుగులు నింపాలని ఈ సందర్భంగా జగన్నాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ గౌరవ సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణు చారి, మహిళా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, ప్రముఖ గాయనీ, గాయకులు పాల్గొన్నారు.

### మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



చందానగర్,మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో చందానగర్ లోని పేదల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ ను కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు బిర్యానీ పొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ సీఎం రేవంత్ రెడ్డి పై ఉండాలని ప్రార్థించారు. ముఖ్యమంత్రి కావడం మన మన అదృష్టం అన్నారు. ఆయన పాలనలో ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు, చెరువుల సంరక్షణ వంటి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. రానున్న 10 సంవత్సరాలు ఆయన సీఎం పదవిలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరదేశి నాయుడు, చంద్రశేఖర్, టిల్లు, రాకేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## బీసీ ఐక్యవేదిక కార్యవర్గ సమావేశంలో నూతన ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. భవిష్య ప్రణాళిక సమాలోచనలు రాబోవు సంస్థ గత స్థానిక ఎన్నికలు జిహెచ్‌ఎంసి మున్సిపల్ ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు అందరూ ఏకమై ఐకమత్యంతో ఎస్సీ ఎస్టీ మైనార్టీల సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధించాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగింది. విద్యా ఉద్యోగం ఉపాధి, వైద్యం లక్షల లక్షలు ఖర్చు ఉన్నందున, ఉచిత విద్య, ఉచిత వైద్యం కల్పించాలని పేదరిక నిర్మూలనలో భాగంగా రోటి కపడా మఖాన్ ఉపాధి ద్వారా కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. కార్యవర్గం సమీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బిసి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బండి రామకృష్ణ గౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యవర్గ సమావేశంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల అధ్యక్షులు మధు యాదవ్, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, అతిథిగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు, పాములేటి యాదవ్, సినీ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవునికి కోటి దివ్వెల హారతి!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటిదీపోత్సవం గొప్ప సాంస్కృతిక వేడుకగా జరుగుతుంది. జైజై శంకర శివ శివ శంకర – అంటూ భక్తులు కోటి దివ్వెల హారతులిస్తూ సాంస్కృతిక వేడుకగా ఈ దీపోత్సవం జరుగుతుంది. తారలే అక్షింతలుగా మేఘంలో ఉరుములే మంగళధ్వనులుగా నటరాజపాదాలను మొక్కుతున్నారు. కల్చరల్ గ్రాండ్ షో అని కేంద్ర సాంస్కృతిక,పర్యాటక శాఖా మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పొగడటం విశేషం. దీన్ని జాతీయ వేడుకగా చేస్తామని పేర్కొనడం బావుంది. పరమశివుడు రుద్రస్వరూపుడు కావునా ఈ చిన్న అగ్నిహారతులు,దివ్వెలతో శివయ్యకు కోటి దండాలు పెడుతున్నారు భక్తులు. నిత్యమంగం అందించే సప్తహారతులతో, హరహర మహాదేవునికి కోట్ల కన్నులు మెరవగా భక్తిని ప్రదర్శిస్తున్నారు. అందరికి శ్రీహరే అంతరాత్మ–అనే సందేశంగా విన్పిస్తుంది. ఎంఎస్ సుబ్బలక్ష్మి మనుమరాళ్ళు ఐశ్వర్య, సౌందర్య గళంలో విన్పించిన భక్తి గీతం సమ్మోహనంగా సాగింది. దైవాన్ని వినోదకార్యక్రమంగా చూపే బ్యూటిఫుల్ క్రాఫ్ట్‌గా కాకుండా ఆదిదైవాన్ని ఓ చైతన్యరూపంగా , ఎగిసిపడే అగ్నిశిఖగా,ఆనంద శివతాండవంగా ఆవిష్కరిస్తున్న ఈ వేడుక మదిలో నిలిచిపోయే మధుర స్పందనగా నిలిచిపోతుందనడంలో సందేహం లేదు!!ప్రతిరోజు దేవీదేవతలకు కళ్యాణాలు,పల్లకీ సేవలు, పీఠాధిపతుల ప్రవచనాలతో ఈ వేడుక వైభవం కనులపండవ చేస్తుంది!

## సామాజిక గమనంపై స్పందించిన ‘నమిలికొండ’కవిత్వం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నమిలికొండ నాగేశ్వరరావు(స్వస్థలం జగిత్యాల,అత్వెల్లి మేడ్చల్‌మండలం). రిటైర్డ్ పంచాయితీ కార్యదర్శిగా ప్రభుత్వ ఉద్యోగం చేసారు. కలం కన్నీళ్ళు,మట్టిసౌరు,భారతమ్మ పదాలు,అమ్మకు అభిషేకం,నాగన్న పదాలు–పుస్తకాలను వెలువరించారు ఈ కవి. తాజాగా ‘అక్షర రథం’ కవితాసంకలనం105కవితలతో వెలువడింది కవి నమిలికొండ తన అర్ధాంగి భారతికి ఈ కవిత్వాన్ని అంకితమివ్వడం విశేషం!!. కాలంతో నడుస్తూ ప్రతిసామాజిక సందర్భంలో తన జీవితసారాన్ని ఈ 76యేళ్ళ కవి అక్షరార్చనా సమర్పించడం ఓ సాహసం!!చందమామ ఒకప్పుడు మేనమామ/ఇప్పుడది శాస్త్రవేత్తల సీమ(పేజీ35)..అంటూ చందమామపై ప్రజ్ఞాన్ ఉపగ్రహం పంపడంపై కవి ఈ కవితలో హర్షం వ్యక్తం చేసారు. స్త్రీలోకం ఆనంద తాండవం చాటిన మహిళా సాధికారత విజయం(పే40)–మహిళాబిల్లు కేంద్రంలో ఉభయసభల్లో పాస్ కావడాన్ని కవి ఆహ్వానిస్తున్నాడు. కట్టుదిట్టమైన భద్రతా వలయాన్ని ఛేదించి విన్యాసమా?(పే56)–పార్లమెంట్‌పై ఆగంతకుల దాడిని ఖండిస్తూ రాసిన కవిత. ఓటర్ల నెత్తిన మెత్తని పిడుగులు కురిపిస్తున్నారు(పే61). ఈ కవితలో గడిచిన పార్లమెంట్ ఎన్నికలప్పుడు గ్రామాల్లో నేతల హడావుడిని చూసి ఈ కవి స్పందించాడు(పే61). అణువణువులో సంబరమా,ఛత్రమై నిలిచే చైతన్యమా(పే105) ఈ కవిత బావుంది. ప్రియతమా చైతన్యమా అనడం బావుంది. అక్షరం దర్పణమే కాదు సాదృశ్యం(పేజీ69)అని కవి అనడం బావుంది. సంసారం ఒక సమరం,సమరమే అమరం(పేజీ85)..కవి భావన బావుంది. భావితరాలకు చిరుదీపం పుస్తకమంటూ రాసిన కవిత ఆనం దింప చేస్తుంది(పే131). పడకు నీవు చిరాకు,కాకు నీవు హైజాకు(పే153).. అంటాడు ఓటరు జాగ్రత్తగా వ్యవహరించాలని సందేశమిచ్చారు కవి. జీవన ప్రయనంలో తన స్వీయ సుదీర్ఘ అనుభవాలను,భావోద్వేగాలను ఉన్నది ఉన్నట్లుగా రాసి,ఎలాంటి పరకాయప్రవేశం లేకుండా కేవలం తన అంతరంగాన్ని ఈ కవి ఆవిష్కరిస్తూ త్వరలో చరిత్రలో నిలిచిపోయే మరో మంచి రచన రావాలని ఆహ్వానిద్దాం!!

## 10న ఆచార్య మసన చెన్నప్పకు బోయిభీమన్న పురస్కారం ప్రదానం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : భీమన్న సాహితీనిధి(వ్యవస్థాపకులు– హైమవతి భీమన్న),కళానిలయం (ఏ.సురేందర్, పుష్పలత)సంస్థల ఆధ్వర్యంలో కళాప్రపూర్ణ, పద్మభూషణ్ డా.బోయి భీమన్న 115వ జయంతిని పురస్కరించుకుని సాహితీ సభను నిర్వహిస్తున్నారు. ప్రముఖ సాహితీవేత్త ఆచార్య మసన చెన్నప్ప(ఓయూ తెలుగు శాఖ,పూర్వ అధ్యక్షులు)కు ‘భీమన్న పురస్కారాన్ని ఈనెల 10న సాయంత్రం 5గం.లకు త్యాగరాయగానసభలో ప్రదానం చేయనున్నారు. ఈమేరకు హైమవతి భీమన్న ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. రూ.25వేల నగదు పురస్కారం డా.మసన చెన్నప్పకు ప్రదానం చేస్తున్నట్లు హైమవతి భీమన్న తెలిపారు. డా.ఏనుగు నరసింహారెడ్డి(తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు)కి ఆత్మీయ అభినందన సత్కారం నిర్వహిస్తున్నారు. ఆచార్య డా.వెలుదండ నిత్యానందరావు (తెలుగు విశ్వవిద్యాలయం వీసీ) ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. డా.ఓలేటి పార్వతీశం, ఆచార్య టి.గౌరీశంకర్,డా.కోయి కోటేశ్వరరావు,డా.గురజాడ శోభాపేరిందేవి, సుమిత్ర పంపన సభకు అతిథులుగా హాజరవుతున్నారు. ప్రముఖ నృత్యగురువు డా. వట్టికోట యాదగిరి ఆచార్య ( భావనాలయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్) శిష్యబృందంచే నృత్యప్రదర్శన నిర్వహిస్తున్నామని హైమవతి భీమన్న తెలిపారు.

## మానవత దృక్పథం వృద్ధుడి జీవితంలో కొత్త అడుగులు

మెరుగు శివకృష్ణ, కిరణ్ గుత్తికొండ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిరుపేద కుటుంబం మానవత దృక్పథంతో చేసిన సేవా సంస్థల సహాయాన్ని సద్వినియోగం చేసుకుని వారి సేవలను గుర్తుంచుకోవడం ప్రతి నిరుపేద బాధ్యతగా భావించాలని,మేడ్చల్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ అన్నారు. సిద్ధిపేట జిల్లా చిట్యాల మండలానికి చెందిన 70 ఏళ్ల వృద్ధుడు పోచయ్య షుగర్ వ్యాధి కారణంగా ఒక కాలును కోల్పోయి సంవత్సరం రోజులుగా నడవలేక బాధపడుతున్నాడు. తిరిగి స్వయంగా నడవాలన్న తపనతో మేడ్చల్ జిల్లా వికలాంగుల సంఘం%శీ% అధ్యక్షుడు మెరుగు శివకృష్ణను సంప్రదించాడు. పోచయ్య ఆవేదన విని, శివకృష్ణ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండతో చర్చించి, భారత్ వికాస్ పరిషద్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అతనికి కృత్రిమ కాలును అమర్చించారు. ఈ సందర్భంగా కిరణ్ గుత్తికొండ మాట్లాడుతూ నిరుపేదలకు తోచినంత సాయం చేయడంలోనే నిజమైన ఆత్మసంతృప్తి ఉంటుందని, సంపాదన కంటే సేవే మన జీవిత విలువను నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషద్ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నరేందర్, మధు, స్వామి, రఘును టీవీ హెచ్ ఎస్ఎస్ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పెద్దగొల్ల నాగరాజు, మహిళా నాయకురాలు యశోద తదితరులు పాల్గొన్నారు.

### భావప్రకటన స్వేచ్ఛ లేకుంటే ప్రజాస్వామ్యం నిలవదు - జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి




సోమాజిగూడ/మేజర్ న్యూస్:: "భావప్రకటన స్వేచ్ఛ లేకుంటే ప్రజాస్వామ్యం నిలవదు. ఇది కేవలం న్యాయసూత్రం కాదు, జీవనసత్యం" అని భారత సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రముఖ జర్నలిస్టు, విశాలాంధ్ర మాజీ సంపాదకులు అక్షరశస్త్రధారి సి. రాఘవాచారి 6వ స్మారకోపన్యాసంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

"రాఘవాచారి డబ్బు కంటే విలువలకు, సత్యానికి ప్రాధాన్యం ఇచ్చిన విలక్షణ సంపాదకుడు. మూడు దశాబ్దాల పాటు నిబద్ధతతో జర్నలిజం చేశారు" అని ఆయన స్మరించారు. భావప్రకటన స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని, దానిని పూర్తిగా నియంత్రిస్తే ప్రజాస్వామ్యం సారం కోల్పోతుందని చెప్పారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. రాజ్యాంగంలో మీడియా ప్రస్తావనను అంబేద్కర్ ఉద్దేశపూర్వకంగా వదిలారని, ప్రజల పక్షాన మీడియా స్వతంత్రంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారని పేర్కొన్నారు.సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఈ స్మారకోపన్యాసానికి పత్రికారంగ ప్రముఖులు కె. రామచంద్రమూర్తి, దేవులపల్లి అమర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సయ్యద్ అజీజ్ పాషా తదితరులు హాజరయ్యారు.

## సినీ కార్మికుల హక్కుల కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన వేడుకలు

### తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిల్మ్ ఛాంబర్‌లో సంబరాలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, సినీ కార్మికుల సంక్షేమం కోసం పలు చర్యలు తీసుకుని, వారి హక్కులను తిరిగి చేర్చేలా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆయన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్ లో కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలో వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులు పి. భరత్ భూషణ్ , సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు %ద% చిత్రపురి అధ్యక్షులు ు వల్లభనేని అనిల్ కుమార్, ఫెడరేషన్ అధ్యక్షులు ు కానుమిల్లి అమ్మిరాజు, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ట్రెజరర్ జి. శ్రీకాంత్, తెలుగు సినిమా టోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, చిత్రపురి కాలనీ కమిటీ సభ్యులు: బత్తుల రఘు, టీ. లలిత, సి. వేణుగోపాల్, డి. రమేష్ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ సినీ సంఘాల నాయకులు మాట్లాడుతూ "సినీ కార్మికుల ఆరోగ్యం, భద్రత, ఉపాధి భద్రత పట్ల సీఎం రేవంత్ రెడ్డి చూపుతున్న ఆసక్తి అభినందనీయం. మా సమస్యలను వినిపించే ప్రభుత్వమే ప్రజల ప్రభుత్వం" అని పేర్కొన్నారు. వేడుకలో పాల్గొన్న సినీ కార్మికులు, విభాగ సంఘాల నేతలు సీఎం రేవంత్ రెడ్డి దీర్ఘాయుష్మత్తో ప్రజాసేవలో మరిన్ని మంచి పనులు చేయాలని ఆకాంక్షించారు.



# పిల్లలకే కాదు.. అందరికీ టీకాలు అవసరం

**- తెలంగాణలో పిల్లలకు పూర్తయిన 67% టీకాలు - అన్ని వయసుల వారికీ టీకాలు వేయాలని సూచిస్తున్న కామినేని ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ శ్రీకృష్ణ**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: టీకాలు అనేవి కేవలం చిన్నపిల్లలకు మాత్రమే వేసేవి కావు, జీవితాంతం ఆరోగ్య రక్షణకు సురక్షితమైన, ప్రభావవంతమైన సాధనం. నివారించదగ్గ అనేక వ్యాధుల నుంచి అవి రక్షణ కల్పిస్తాయి. ప్రతి సంవత్సరం నవంబర్ 10న ప్రపంచ టీకా దినోత్సవం సందర్భంగా అన్ని కుటుంబాల్లోనూ వివిధ వయసుల వారు తీసుకోవాల్సిన టీకాలు, వాటి ప్రాధాన్యం గురించి కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్ డా. శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు తెలిపారు. ఆధునిక వైద్యం సాధించిన అతిగొప్ప విజయాల్లో టీకాలు ప్రజారోగ్యానికి ఎంతో ఉపయోగపడుతు న్నాయి. మన దేశంలో యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం (యూఐపీ) కింద ప్రతి సంవత్సరం సుమారు 2.67 కోట్ల మంది శిశువులు, 2.9 కోట్ల మంది గర్భిణీ స్త్రీలు టీకాలు పొందుతున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యుహెచ్ఓ), యూనిసెఫ్ అంచనాల ప్రకారం.. భారతదేశంలో డీటీపీ3 (డిఫ్తీరియా-టెటనస్-పెర్టుస్సిస్) టీకా దాదాపు 94% మందికి అందుతోంది. అంటే యూనివర్సల్ ఇమ్యునైజేషన్ దాదాపు సాధించినట్లే. తెలంగాణలో పిల్లలకు టీకాలు సుమారు 67% అందుతున్నాయి. అంటే కొంతవరకు విజయం సాధించినా ఇంకా మరింతమందికి అందాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మారుమూల గ్రామాలు, వలసల కుటుంబాల్లో అవగాహన కల్పించాలని తెలుస్తోంది. ఇటీవలి అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం.. టీకాలు ఎంతగా ప్రభావం చూపిస్తాయో తెలుస్తోంది.ద లాన్సెట్ గ్లోబల్ హెల్త్ (2025) ప్రచురించిన అధ్యయనం ప్రకారం 1974 నుంచి ఇప్పటి వరకు 154 మిలియన్ల మంది ప్రాణాలను టీకాలే కాపాడాయి. అంటే ప్రతి నిమిషానికి 6 ప్రాణాలను కాపాడినట్లు లెక్క. వీటిలో మీజిల్స్ టీకా ఒక్కటే 60% ప్రాణాలను కాపాడింది. దీన్ని బట్టి అంతర్జాతీయంగా పిల్లల మరణాలను తగ్గించడంలో టీకాల పాత్ర ఏంటో తెలుస్తుంది. ఇంటర్నేషనల్ ఇన్ఫెక్షువస్ డిసీజెస్ సొసైటీ (ఐఎస్ఐడీ) అధ్యయనం ప్రకారం, 1980లలో ప్రారంభించిన ఎక్స్‌పాండెడ్ ప్రోగ్రాం ఆన్ ఇమ్యునైజేషన్ (ఈపీఐ) స్మాల్‌పాక్స్ నిర్మూలన, పోలియో నియంత్రణ కూడా సాధ్యమయ్యాయి. ఉయ్యాల నుంచి వృద్ధాప్యం వరకు" అనే దృష్టిలో టీకాలను చూడాలని డాక్టర్ శ్రీకృష్ణ స్పష్టం చేశారు. "టీకాలు సురక్షితమైనవి, సమర్థమైనవి, అత్యవసరం. అవి కేవలం ఒక్కరిని రక్షించడమే కాదు, మొత్తం సమాజాన్ని కాపాడుతాయని తెలిపారు. కామినేని ఆస్పత్రిలో పిల్లలు, పెద్దలు, వృద్ధుల కోసం అన్ని ముఖ్యమైన, అధునిక టీకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలందరూ ఆస్పత్రిని సందర్శించి, తమ టీకాల రికార్డును సకాలంలో తనిఖీ చేసుకుంటూ, అవసరమైన టీకాలు తప్పక తీసుకోవాలి" అని డాక్టర్ శ్రీకృష్ణ సూచించారు. ప్రభుత్వాస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా టీకాలను యూఐపీ కింద అందిస్తారని ఆయన చెప్పారు. అదే సమయంలో గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లోను, వివిధ పాఠశాలల్లో కూడా టీకా కార్యక్రమాలు అమలవుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఈ టీకా కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తూ సమాజ ఆరోగ్యానికి తోడ్పడుతోందని చెప్పారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నిర్ణయాత్మకంగా మారుతున్న యువ ఓటర్లు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నవంబర్ 11 న జరగనున్న ఉప ఎన్నిక రాజకీయ వర్గాల్లో అసాధారణ ఆసక్తి రేపుతోంది. ఈసారి ఎన్నికల గమనాన్ని మార్చే ప్రధాన శక్తిగా 30 నుంచి 39 ఏళ్ల యువ ఓటర్లు అవతరించారు. జనాభా నిర్మాణంలో వారివారి వంతు గత ఎన్నికలతో పోలిస్తే గణనీయంగా పెరగడం, వారికి స్వంత అభిప్రాయాలు, అభివృద్ధి ప్రాధాన్యతలు స్పష్టంగా ఉండడం వంటివి ఈ ఎన్నికను విశేషంగా మార్చుతున్నాయి.

### ఎవరు ఈ నిర్ణయాత్మక వర్గం?

జూబ్లీహిల్స్‌లో గత పది సంవత్సరాల్లో కొత్తగా నివసించడానికి వచ్చిన కుటుంబాలు, ఐటీ ఉద్యోగస్తులు, సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పని చేసే యువత, స్టార్టప్ రంగంలో పనిచేస్తున్న వారు, స్వగృహం నుండి పనిచేసే ఉద్యోగులు, చిన్న వ్యాపార వర్గాలు, సినీ కార్మికులు పెద్ద సంఖ్యలో చేరారు. వీరి అవసరాలు నగర జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్నాయి.

వీరు పార్టీ కంటే పనులకు, హామీలకంటే అమలు చేసిన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారని సమీక్షల్లో బయటపడింది.

### గత ఎన్నికల పోలింగ్ విశ్లేషణ

సంవత్సరం - మొత్తం ఓటర్లు - పోలింగ్ ఓటు - శాతం
2009 - 2,59,416 - 1,21,893 - 52.76%
2014 - 2,39,522 - 1,48,761 - 50.18%
2018 - 4,11,587 - 2,07,387 - 50.36%
2023 - 4,01,365 - 2,08,561 - 51.92%

స్థానికుల ప్రకారం, 2025 ఉప ఎన్నికల్లో కూడా పోలింగ్ 50% నుంచి 55% మధ్యలో ఉండే అవకాశం బలంగా కనిపిస్తోంది. ఈసారి కూడా నిర్ణయాత్మకంగా వ్యవహరించే వర్గం అదే ు 30-39 ఏళ్ల మధ్య వయస్సు గల ఓటర్లు.

### ప్రజల ప్రధాన ఆందోళనలు

జూబ్లీహిల్స్ లో షాపింగ్ సెంటర్లు, ఫిల్మ్ స్టూడియోస్, అపార్ట్మెంట్లు, అంతర్జాతీయ బ్రాండ్ రిటైల్ సెంటర్లతో ప్రసిద్ధి పొందిన ప్రాంతం అయినా, ప్రజలకు తీరని సమస్యలు ఇంకా ఎన్నో ఉన్నాయి:

ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లు
సురక్షిత డ్రైనేజీ వ్యవస్థ లోపం
ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల కొరత
పార్కింగ్ స్థలాలు లేకపోవడం
పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అంతరాయం
ప్రాంతీయ ఆసుపత్రి సదుపాయాల లోటు

ఈ సమస్యల పరిష్కారాన్ని ఎవరు నిజంగా చేయగలరు? అన్న చర్చ ఓటర్లలో బలంగా ఉంది. అభివృద్ధి పనులు ఎన్నికల దిశను ప్రభావితం చేస్తున్నాయా?

ప్రస్తుతం నియోజకవర్గంలో సుమారు రూ.150 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్ సిస్టమ్స్, పార్కుల ఆధునికీకరణ లాంటి పనులు వేగంగా జరుగుతుండటం యువతలో ఆకర్షణ కలిగించిన అంశం.

ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే కారణంతోనే ఇటీవల బోరబండ, యూసుఫ్‌గూడ, శ్రీనగర్‌కాలనీ ప్రాంతాల నుంచి పలు వర్గాల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ప్రత్యేకతగా నిలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీల కంటే పనులు, హామీల కంటే నమ్మకం, ప్రచారాల కంటే ప్రజా అనుభవం ఆధారంగా ఓటర్ల తీర్పు వెలువడనుంది. ఈసారి ఫలితాన్ని నిర్ణయించేది నినాదాలు కాదు ు యువత అభిమతం. 30%-%39 ఏళ్ల వర్గం ఈ ఎన్నికకు నిజమైన కింగ్ మేకర్లు.

## ప్రజల గుండెల్లో చోటు సంపాదించిన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి : నవీన్ యాదవ్







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రజల గుండెల్లో చోటు సంపాదించిన ప్రజా నాయకుడు.. అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముందు చూపు నాయకుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నవీన్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నేతలు.. కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా.. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి దయానంద్, ..స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..మహిళా నాయకులు..కార్యకర్తలు..అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి గారి సేవా ప్రేరణ, నాయకత్వ దృక్పథం, ప్రజల పట్ల ఉన్న అనురాగాన్నికొనియాడారు. తెలంగాణకు తెలివైన నాయకత్వం ఇచ్చిన రెవంత్ రెడ్డి దీర్ఘాయుష్మంతుడై.. రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు చేర్చాలని కోరుకుంటున్నామని అన్నారు.

# వెంగళరావునగర్‌లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ డీఎన్ఆర్ రెసిడెన్సీ (సీ/2)లో శనివారం పార్టీ నేతలు, అభిమానులు కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, పార్టీ నేతలు కలిసి కేక్ కట్‌చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాయల నాగేశ్వరరావు, అన్వేష్‌రెడ్డి, చిలకల వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, ప్రసాద్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి సేవా ప్రేరణ, నాయకత్వ దృక్పథం, ప్రజల పట్ల ఉన్న అనురాగాన్ని కొనియాడారు. తెలంగాణకు తెలివైన నాయకత్వం ఇచ్చిన రేవంత్‌రెడ్డి దీర్ఘాయుష్మంతుడై రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు చేర్చాలని కోరుకుంటున్నామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన ఎర్రగడ్డ గౌడ సంఘం

### నవీన్ యాదవ్ న్యాయకత్వం నేడు జూబ్లీహిల్స్ ప్రజలకు ఎంతో అవసరం – అంబాల శంకర్ గౌడ్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. రానున్న శాసనసభ ఉప ఎన్నికల్లో ఎర్రగడ్డ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం, ఎర్రగడ్డ గౌడ సంఘం కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు తెలిపింది. ఈ మేరకు సహకారం సంఘం అధ్యక్ష్యులు అంబాల శంకర్ గౌడ్ శనివారం మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేత వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తమ మద్దతు కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన, అభివృద్ధి, సంక్షేమానికి వారు తీసుకుంటున్న చర్యలను వివరించడం అలాగే గత 50 యేండ్లుగా చిన్న శ్రీశైలం కుటుంబంతో ఉన్న పరిచయంతో పాటు 20 సంవత్సరాలుగా ఆయన కుమారుడు నవీన్ యాదవ్ చేస్తున్న సమాజిక సేవ, ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్న సందర్భాలను గమనిస్తున్నాము. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా అవకాశం ఇవ్వడం మంచి పరిణామం. గెలుపులో మేము సైతం బాగ్యస్వాములు కావాలన్న తలంపుతో సహాకారం సంఘం అలాగే ఎర్రగడ్డ గౌడ సంఘం నవీన్ యాదవ్‌కు తోడుగా నిలుస్తునట్లు శంకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీధర్ గౌడ్, బోరబండ గౌడ సంఘం అధ్యక్ష్యులు లక్ష్మణ్ గౌడ్, రహ్మత్‌నగర్ గౌడ సంఘం అధ్యక్ష్యులు హరిబాబు గౌడ్, వెంకట్‌గిరి గౌడ్ సంఘం అధ్యక్ష్యులు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ పాలన సాగిస్తోందని నర్సారెడ్డి భూపతిరెడ్డిఅన్నారు. శనివారం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్ని నర్సారెడ్డి భూపతిరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలపై సత్వరమే పరిష్కరించేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గ్రేవియార్డ్ (స్మశానవాటిక) లేకపోవడం ప్రజలు నాయకుల దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేసి వారి సమస్యను సత్వరమే పరిష్కారం దిశగా పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వ మతాలను సమాన దృష్టితో చూస్తుందని దానిలో భాగంగా ఇక్కడ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ వర్గాలకు సమాన గౌరవం ఇస్తూ అన్ని కులాల వారికి వేరువేరుగా స్మశానవాటికలు ఏర్పాటు చేస్తుందని అది కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని అన్నారు.

# ఆకట్టుకున్న గురు శిష్య నృత్య పరంపర నృత్య ప్రదర్శనలు

### రవీంద్రభారతిలో సిరాజ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సీజన్ 5 వేడుకలు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : సిరాజ్ డాన్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురు శిష్య నృత్య పరంపర సీజన్ 5 పేరిట సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతి ప్రధాన వేదికలో అద్భుతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాట్య మయూరి డా. ప్రసన్న రాణి, ప్రముఖ సంఖ్య శాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ, ప్రముఖ డైరెక్టర్ కె. వై గిరిరాజ్, నటి డా. రోజా ఖుషి, జబర్దస్త్ నటుడు పొట్టి చిట్టిబాబు, నటులు టార్జన్, సినీ నటీమణులు పద్మిని, భవాని, బాల నటి కార్తీక పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..
2001 లో గురు శిష్య నృత్య పరంపర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన సిరాజ్ మాస్టర్ 5 సీజన్ ల వరకు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం సిరాజ్ మాస్టర్ కళాకార్ యూత్ ఫెస్టివల్ –2026 పోస్టర్ ను ఆవిష్కరించారు. యూత్ ఫెస్టివల్ ను కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గురువులు, కళాకారులకు అవార్డులను ప్రధానం చేశారు. సభకు ముందు శాస్త్రీయ జానపద, దేశ భక్తి పాటలపై యువ గురువుల నుండి సీనియర్ గురువు వారి శిష్యులతో చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి.

# అన్నదాన దాతలకు అభినందనలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అన్నదానం గొప్పదానమని ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి గురుస్వామి అన్నారు. నిజాంపేట్ శ్రీ భ్రమరాంభ సహిత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మొట్టమొదటి సారి ఈ నెల 17 వ తేదీ నుండి ఆలయ ధర్మకర్తల కుటుంబం ఏనుగుల మాధవరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన విషయం విదితమే, శనివారం 23 వరోజు అన్నదాత జక్కంపూడి నాగరాజు, శిరీష దంపతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటి సారి చేస్తున్న ఈ అయ్యప్ప స్వాముల అన్నదానం కార్యక్రమంకు స్వాముల, దాతల నుండి వస్తున్న స్పందన మరింత ఉత్సాహానిస్తుందని అన్నారు. అయ్యప్ప దయతో మున్ముందు మరిన్ని దైవిక కార్యక్రమాల నిర్వహణ చేస్తామని అన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# టీకాలు భవిష్యత్తు రక్షణ కవచాలు, ప్రపంచ టీకా దినోత్సవం నవంబర్ 10

**డా. బాబు ఎస్. మడార్కర్, (క్లినికల్ డైరెక్టర్, చీఫ్ నీయోనటాలజిస్టు,కిమ్స్ కడల్స్, సికింద్రాబాద్)**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వ్యాధి తాకే ముందే దానిని నివారించే మన సామర్థ్యం టీకాలు. టీకాలు కేవలం వైద్య ఆవిష్కరణ మాత్రమే కాకుండా, ప్రతి తరాన్ని కాపాడే సామూహిక బాధ్యత యొక్క సంకేతం. ప్రతి టీకా మోతాదు అనేది ఆరోగ్యానికి, భద్రతకు, మరియు సమానతతో నిండిన బలమైన భవిష్యత్తుకు ఇచ్చే ఒక నిశ్శబ్ద హామీ. టీకాలు మానవ చరిత్రను మార్చిన అత్యంత శక్తివంతమైన ఆవిష్కరణ ల్లో ఒకటి. స్మాల్ ఫాక్స్ నిర్మూలించడం నుండి దేశంలో పోలియోను నిర్మూలించడం వరకు, టీకాలు కోట్లాది ప్రాణాలను రక్షించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రకారం, టీకాలు ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 30%–%50 లక్షల మరణాలను నివారిస్తాయి. ఇవి మానవాళికి తెలిసిన అత్యంత సురక్షితమైన, తక్కువ వ్యయంతో కూడిన, మరియు విస్తృత ప్రాధాన్యమున్న ఆరోగ్య చర్యల్లో ఒకటిగా నిలిచాయి. భారతదేశం యొక్క యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం (యుపిఐ), 1985లో ప్రారంభించబడింది, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజా ఆరోగ్య కార్యక్రమాలలో ఒకటి. ఇది ప్రతి సంవత్సరం 2.7 కోట్ల శిశువులకు మరియు 3 కోట్ల గర్భిణీ స్త్రీలకు 12 ప్రాణాంతక వ్యాధుల నుండి ఉచిత టీకాలను అందిస్తుంది. ఈ విజయానికి పునాది వేశారు లక్షలాది ఆరోగ్య కార్యకర్తలు. ఆశా, ఏఎన్ఎమ్, మరియు నర్సింగ్ సిబ్బంది దూరప్రాంత గ్రామాలు, కొండలు, మరియు అడవులను దాటి ప్రతి ఇంటికి రక్షణ తీసుకెళ్తున్నారు. అయితే, సవాళ్లు ఇంకా ఉన్నాయి. భౌగోళిక అడ్డంకులు, పేదరికం, అపోహలు, కోవిడ్ తరువాతి అంతరాయాలు కొన్ని ప్రాంతాల్లో టీకాల ఇవ్వడానిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కోల్డ్ చైన్ వ్యవస్థలను బలోపేతం చేయడం, కోవిన్వంటి డిజిటల్ మానిటరింగ్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించడం, అత్యవసర %ఽ% ఐచ్ఛిక టీకాలపై అవగాహన పెంచడం తదుపరి ముఖ్యమైన దశలు. టీకా కార్యక్రమాల విజయానికి కేంద్రబిందువులో సమానత్వం ఉంది. మిషన్ ఇంద్రధనుష్ వంటి కార్యక్రమాలు కవరేజీని వేగవంతం చేశాయి. కానీ నిజమైన పురోగతి ప్రతి చిన్నారి మరియు ప్రతి వయోజనకుడికి, వారి నేపథ్యం లేదా ప్రాంతం ఏదైనా సరే, టీకాలు అందినప్పుడే సాధ్యమవుతుంది. టీకాలు ప్రభుత్వ పథకమని కాకుండా, సామూహిక బాధ్యతగా చూడాలి.

చిన్నారుల టీకాలపై ఎక్కువ దృష్టి పెట్టినప్పటికీ, పెద్దల టీకాలు కూడా అంతే ముఖ్యమైనవి. పెద్దవారికి ఇన్ఫ్లుయెన్జా, నిమోనియా, హెపటైటిస్ బి, హెచ్‌పివి సంబంధిత క్యాన్సర్లు వంటి వ్యాధులపై రక్షణ అవసరం. టెటనస్, డిఫ్తీరియా, మరియు పర్టుసిస్ బూస్టర్ డోసులు ప్రతి 10 ఏళ్లకు ఒకసారి తీసుకోవాలి. కార్యాలయాలు, ఆసుపత్రులు, మరియు వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లు జీవితాంతం టీకాల సంస్కృతిని ప్రోత్సహించాలి. టీకా పట్ల ఎక్కువగా తప్పుడు సమాచారంతో పెరుగుతోంది. దీనిని ఎదుర్కోవాలంటే నమ్మకం, పారదర్శకత, మరియు వైద్య నిపుణులు సమాజాల మధ్య బలమైన సంభాషణ అవసరం. టీకాలు అత్యంత కఠినమైన పరీక్షలను ఎదుర్కొని ఆమోదించబడతాయి, మరియు వాటి భద్రత, ప్రభావశీలతకు దశాబ్దాల శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి. ప్రతి విజయవంతమైన టీకా కార్యక్రమం వెనుక ఉన్నది మనుషుల కృషి. దూరప్రాంతాల వరకు నడిచి వెళ్లి కుటుంబాలను ధైర్యం చెప్పే ఆరోగ్య కార్యకర్తలు, నర్సులు, వైద్యులు. వారి అంకితభావమే భారత ఆరోగ్య వ్యవస్థకు ప్రాణం. ప్రపంచ టీకా దినోత్సవం 2025 సందర్భంగా మనం ఒక సమిష్టి ప్రతిజ్ఞ చేద్దాం. ఏ చిన్నారి, ఏ పెద్ద, ఏ సమాజం కూడా వెనుకబడకూడదు. ప్రతి టీకా ఒక ఆశా కవచం ప్రాణాలను కాపాడుతుంది, కుటుంబాలను బలపరుస్తుంది, ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మిస్తుంది.

# పోలీస్ ... ప్రతిష్టను పెంచేలా ఉండండి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి నుంచి డీసీపీ స్థాయి అధికారి వరకు అవినీతి, విధుల్లో నిర్లక్ష్యం, శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం, పరిధి దాటి పనిచేయడం వంటి పనులకు పాల్పడితే నగర సిపి సజ్జనార్ సూచన మేరకు కఠిన చర్యలు తప్పవని ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి అన్నారు. శనివారం కింగ్ కోటి లోని ఈడెన్ గార్డెన్స్లో, ఈస్ట్ జోన్ ప్రాంత పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ, సుల్తాన్ బజార్, కాచిగూడ, ఓయూసీటీ ,చిలకలగూడ డివిజన్ల ఏసీపీలు, సబ్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ ఎస్సై ,హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ కానిస్టేబుల్స్, హోంగార్డులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, నగర్ సి పి విసి సజ్జనార్ రూపొందించిన రోడ్ మ్యాప్ ను డీసీపీ వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాసేవలో మెరుగుదల , ప్రజలతో అనుబంధాన్ని పెంచే కమ్యూనిటీ పోలీసు వంటి కార్యక్రమాలను పటిష్ట పరచడంపై సూచనలు చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ ప్రతిష్టను ఎట్టి పరిస్థితుల్లోనూ మసకబారకుండా నిజాయితీగా పారదర్శకంగా విధులను నిర్వర్తించాలని డీసీపీ స్పష్టం చేశారు.

# బాసర కార్తీక పౌర్ణమి స్నాన యాత్ర



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ లకడీ కా పుల్ శాఖ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి (డుబ్కి పూనమ్) పావన సందర్భంగా బాసరలోని గోదావరి నదిలో స్నాన యాత్రను విజయవంతంగా నిర్వహించారు. ఈ పవిత్ర యాత్రలో మొత్తం 42 మంది సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సభ్యులందరూ ఉదయం 7 గంటలకు బస్సులో బాసరకు బయలుదేరారు. మధ్యాహ్నం బాసరకు చేరుకుని అందరూ గోదావరి నదిలో శ్రద్ధా భక్తులతో స్నానం చేసి, విద్యా దేవత అయిన శ్రీ సరస్వతి మాత ఆలయంలో దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు.సభ్యులందరూ రాత్రి 7 గంటలకు తిరుగు ప్రయాణం ప్రారంభించి అర్ధరాత్రికి సురక్షితంగా వారి నివాసాలకు చేరుకున్నారు. ఈ యాత్ర విజయవంతం కావడంలో ఛైర్మన్ విజయ్ కుమార్ అగర్వాల్, యాత్ర కన్వీనర్ రాజీవ్ అగర్వాల్, అధ్యక్షులు సునీల్ కుమార్ అగర్వాల్, మంత్రి జై కుమార్ అగర్వాల్, సహ మంత్రి ముఖేష్ అగర్వాల్, కోశాధికారి అర్జున్‌లాల్ అగర్వాల్, గోవింద్ రామ్, ముఖేష్ మోడీ సహా ఇతర సభ్యులు విశేషంగా సహకరించారు. ఈ యాత్ర సభ్యులందరికీ ఆధ్యాత్మిక, ఆత్మీయ అనుభూతిని అందించింది.

# మూడో మహాసంగ్రామ ప్రసక్తి లేదు ..

**లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాశ్ నారాయణ్ తో సుంకవల్లి సత్తిరాజు ముఖాముఖి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :వేగంగా మారుతున్న ప్రపంచ పరిణామాలు మూడో మహా సం గ్రామానికి దారి తీస్తా యన్న వాదనను లోక్ సత్తా వ్యవస్థాపకులు డా. జయప్రకాశ్ నారా యణ్ తిరస్కరించారు. సామాజిక విశ్లేషకులు, మోటివేషనల్ స్పీకర్ సుంకవల్లి సత్తిరాజు హైదరాబాద్ లో డా. జయ ప్రకాశ్ నారాయణ్ తో జరిపిన ముఖాముఖిలో ఈ విషయాన్ని గురించి విశదీకరించారు. భారత్ కంటే ఏడు రెట్లు అధిక జిడిపి కలిగి, ఆయుధ సంపత్తిలో అగ్రగామిగా ఉన్న అమెరికా , భారత్ ను దెబ్బతీయడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నదన్న సుంకవల్లి ప్రశ్నకు జయ ప్రకాశ్ నారాయణ్ సమాధాన మిస్తూ, డోనాల్డ్ ట్రంప్ నిలకడ లేని, చాదస్తపు వైఖరిని

గురించి భారత్ పట్టించు కోనవసరం లేదని, అమెరికాతో శతృత్వం పెంచుకోనవసం లేదని చెబుతూ బ్రిక్స్ దేశాల కూటమి గురించి, అమెరికా డాలర్ కు ప్రత్యామ్నాయం గురించి జె. పి వివరించారు. భారతదేశం అనవసరమైన విషయాల జోలికి పోకుండా ఆర్థికంగా బలోపేతం కావడానికే ప్రయత్నించడం ఉత్తమమని పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితి విఫలమైనదనే సుంకవల్లి వాదనను జె. పి తిరస్కరిస్తూ, ఐక్యరాజ్య సమితి తనకున్న పరిధిని బట్టి వ్యవహరించం అనివార్యమని, అలాగని ఐక్యరాజ్య సమితి ప్రపంచానికి ఏమీ చేయడం లేదనడం సముచితం కాదని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, భారత దేశం లో ఆహారభద్రత సమస్య తలెత్తబోదని వివరించారు. రైతులు డిమాండ్ ఉన్న పంటలను పండించాలని, వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని జె. పి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా సుంకవల్లి సత్తిరాజు తాను వ్రాసిన “అవనికి ఊపిరి అరణ్యమే” అనే ఒక దినపత్రికలోని ముఖచిత్ర కథనాన్ని పరిశీలించారు. విశ్వజనని ఫౌండేషన్ వారి అక్షరశిల్పి అవార్డును పొందిన సుంకవల్లి సత్తిరాజును జె. పి అభినందించారు. బిజీ షెడ్యూల్ లో కూడా తన విన్నపాన్ని మన్నించి తనకు ఇంటర్వ్యూ ఇచ్చిన జయ ప్రకాశ్ నారాయణ్ ను సుంకవల్లి సత్తిరాజు ప్రశంసించారు.

# నవీన్ యాదవ్ ఓటమితో కాంగ్రెస్‌కు బుద్ధి రావాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :యువ నాయకుడు విజయ్ మల్లంగి నాయకత్వం లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో గత నాలుగు రోజులుగా సాగి స్తున్న ఓటరు చైతన్య యాత్ర లో ఆమ్ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కాన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ శనివారం పాల్గొని ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్, రహమత్‌నగర్ , బోరాబండ ప్రాంతాల ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేసిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు ఓటరు చైతన్య యాత్ర లో ఆమ్ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కాన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మరియు విజయ్ మల్లంగి, ఎం.డి. మజీద్, రాములు గౌడ్, డా. అంసారి, జావీద్ షరీఫ్, అజీమ్ బైగ్

, లియాఖత్ ఖాన్, స నూజ్, రాకేష్ రెడ్డి, కోడంగల్ శ్రీనివాస్, ఎస్.ఎన్. రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, రోహన్ ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. డా. సుధాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఉద్దేశించి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ పథకం, హామీ ఇచ్చిన స్కూటర్లు, ఒక తులం బంగారం, రైతు బంధు, ఇంద్రమ్మ ఇళ్లు, వృద్ధులకు ?4,116 పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు ఎక్కడ? అనే ప్రశ్నలు వేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప, ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీల్లో ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదని, అంతేకాకుండా వెనుక ద్వారం ద్వారా బస్సు ఛార్జీలను పెంచిందని ఆయన పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ ప్రాంతంలో కనీస పౌర సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని ప్రస్తావిస్తూ, ప్రజలు పాలక పార్టీని జవాబుదారీగా నిలిపే సమయం వచ్చిందని ఆయన అన్నారు. “ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్‌కు పాఠం చెప్పాలి,” అని పేర్కొంటూ, ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలని ప్రజలను పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ 42% బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీతో కుమ్మక్కై ద్వంద్వ పాత్ర పోషిస్తోందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల జవాబుదారీతనం ద్వారానే మంచి పాలనను, మెరుగైన ప్రజా సేవలను సాధించగలరని ఆయన గుర్తు చేశారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సమాజంలో సహాయం కోరే నిజమైన ఆపన్నులకు నాగ శిరీష సేవాసమితి అండగా నిలుస్తుందని అధ్యక్షుడు రాకేష్ వెల్లడించారు. ఈ .మేరకు ఆయన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సేవా సమితి ఉపాధ్యక్షురాలు శిరీష తో కలిసి శనివారం మీడియాతో మాట్లాడారు. తల్లిదండ్రులు లేని అనాథలకు ఆర్థికంగా వారి ఎదుగుదలకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. చదువు, వైద్యం, మరి ఇతర సహాయమైన తమ సంస్థను సంప్రదించవచ్చునని అన్నారు. తమ సంస్థ ద్వారా గత కొన్ని ఏళ్లుగా ఆపన్నులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. క్యాన్సర్ బాధితులకు సైతం తమ సంస్థ ద్వారా అండగా నిలిచామని అన్నారు.

# బంగారు చైన్‌ను తస్కరించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన చిక్కడపల్లి పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః అప్పులు పెరిగిపోయి,ఆర్థిక ఇబ్బందులనుంచి బయటపడేందుకు ఏకంగా వృద్ధురాలిలోనున్న బంగారు అభరణాన్ని తస్కరించి పరారీ అయిన ఇద్దరు నిందితులను చిక్కడపల్లి పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి బంగారు చైన్,ఓప్పో ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చిక్కడపల్లి డివిజన్ ఏ.సి.పి. ఎల్. రమేష్ కుమార్ తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలను చిక్కడ పల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. బోరబండలో నివసిస్తున్న గుడిపాటి బ్రాహ్మయ్య (51), గుడిపాటి అంజలీ (48)లు ఆర్థిక ఇబ్బందులతో గడుపుతున్నారు. అప్పులు బాగా పెరిగిపోవడంతో, బ్రాహ్మయ్య ఒంటరిగానున్న వృద్ధురాలి మెడలోనున్న బంగారు చైన్‌ను లాక్కొని అప్పులు తీర్చుకోవచ్చునే పథకాన్ని రచించాడు. అందుకు భార్య సహకారం తీసుకున్నారు. ఇదిలా ఉండగా గత నెల31వ తేదిన రాత్రి చిక్కడపల్లిలోని దేవి థియేటర్ ప్రాంతానికి చెందిన సురేఖ అనే 69ఏళ్ళ వృద్ధురాలు ఇంటినుంచి షాప్పింగ్‌కోసం రోడ్డుగుండా నడుచుకుంటూ వెళ్ళుతుండగా, ఆకస్మాత్తుగా చీకటిలో బ్రాహ్మయ్య ముఖానికి మాస్క్ ధరించి,ఆమె మెడలోనున్న బంగారు చైన్‌ను బలవంతంగా లాక్కొని పరారీ అయ్యారు. బాధితురాలు జరిగిన విషయాన్ని తమ పోలీసులకు నేరుగా ఫిర్యాదు చేసింది. కేసును నమోదు చేసుకున్న తమ పోలీసులు రంగంలోకి దిగి, అన్ని సి.సి. కెమెరాలను పరిశీలించి ధర్యాప్తును వేగవంతం చేశారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు శనివారం ఇద్దరు నిందితులు ఆశోక్‌నగర్‌లోని సహరా బేకరీవద్ద అనుమానస్పదంగా తిరుగుతుండగా తమ పోలీసులు వారిని ప్రశ్నించి విచారించగా, చేసిన నేరాన్ని వారు ఒప్పుకోవడంతో వారిద్దరిని అరెస్టుచేసి,వారివద్దనుంచి 4.6 గ్రాముల గోల్డ్ చైన్,మణప్పురంలో కుదువపెట్టిన రసీదు, ఓ ఒప్పో మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ ఆదేశాల మేరకు,అడిషనల్ డి.సి.పి. బి. ఆనంద్ ,ఏ.సి.పి.ఎల్. రమేష్ కుమార్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ బి. రాజు నాయక్ ఆధ్వర్యంలో డి.ఐ. ఎం. శంకర్,ఎస్.ఐ. మహ్మద్ కరీమ్‌తోపాటు క్రైమ్ పోలీసులు పాల్గొన్నారు.

# జూబ్లి హిల్స్‌లో బిసి అభ్యర్థిని గెలిపించుకుందాం

### బిసి సంఘాల ప్రతినిధుల సమావేశంలో కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃజూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో బిసి అభ్యర్థి అయిన నవీన్‌యాదవ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం బిసిలంతా ఏకతాటిపై బిసి అభ్యర్థి గెలుపులో భాగస్వాములు కావాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ అధ్యక్షులు, బిసి విశ్వకర్మ జెఎసి నాయకులు కౌలె జగన్నాదం పిలుపునిచ్చారు. శనివారం బిసి భవన్‌లో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ గణేష్ చారి, బిసి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరైన బిసి కుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో జగన్నాదం పాల్గొని చట్ట సభల్లో బిసిల సంఖ్య పెరగాలని తద్వారా బిసి ల హక్కుల సాధనకు మార్గం
సుగమమం అవుతుందన్నారు. ఈ సమావేశంలో బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, శంకరాచారి, శ్రీనివాసచారి, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ కళాప్రదర్శనలు మానసిక ఉల్లాసానికి దోహదం

### సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : నవరసభరితమైన మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ కళాప్రదర్శనలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. ఇవి ఎల్లవేళలా అన్నిరకాల ప్రజలను ఆకట్టుకుని అలరించే అరుదైన కళలని ఆయన ప్రశంసించారు. అందుకే వీటికి సంబంధించి ప్రత్యేక డిప్లొమా కోర్సును తెలుగు విశ్వవిద్యాలయంలో బోధిస్తున్నట్లు నిత్యానందరావు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కిన్నెర 48వ వార్షిక వారోత్సవాల్లో భాగంగా మాయావినోదం పేరిట మిమిక్రీ, మ్యాజిక్ ప్రదర్శనలు రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య వెలుదండ నిత్యానందరావు , ప్రముఖ సినీ నటుడు జెన్నీ, ఇంద్రజాలకుడు బి.వి.సత్యనగేష్, మిమిక్రీ కళాకారుడు పేరడి గురుస్వామి, సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్
పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజహితాన్ని కాంక్షించే కళలు కళాకారుడి ప్రతిభను




చాటడమే కాకుండా వేలాదిమందికి స్వయం ఉపాధికారకాలుగా విరాజిల్లుతున్నాయని పేర్కొన్నారు.
అనంతరం మాయావినోదంలో అద్భుత ప్రదర్శనలిచ్చిన 21మంది మిమిక్రీ, మేజిక్, మైమ్ కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు.

### శ్రీ మరకత లింగేశ్వర స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃశ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో ఉప్పుగుడ ప్రాంతంలో శివతత్వం పెంపొందించడానికి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఉప్పుగూడ శ్రీ మహంకాళీ ఆలయ కమిటి ఆహ్వానం మేరకు నూతనంగా ప్రతిష్టించిన శ్రీ మరకత లింగేశ్వర స్వావమి వార్లను ప్రత్యేకంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వార్లకు ప్రత్యేక బస్మా హారతి ఇవ్వడం కోసం ఆలయ నిర్వాహకులు గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్‌ను ఆహ్వానించడం పట్ల శివ స్వాములు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివతత్వం పెంచడానికి శివ స్వాములంతా శ్రీ మరకత లింగేశ్వర స్వామిని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మికతతోనే మానసిక, శారీరక ధృఢత్వం పెరుగుతుందని, శాంతి సమాజం నిర్మాణం అవుతుందని ఈ సందర్భంగా గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ ఆకాంక్షించారు.

# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో 'వందే మాతరం' 150 ఏళ్ల సంస్మరణోత్సవం




కూకట్ పల్లి, మేజర్ న్యూస్:జాతీయ గేయం 'వందేమాతరం' 150వ సంస్మరణ కార్యక్రమాన్ని బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ 'వందే మాతరం' పూర్తి గేయాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ 2025తో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయని, స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చి.. నేటికీ దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న చిరతరమైన ఈ గేయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్మరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన జాతీయ గేయం 'వందే మాతరా'న్ని 1875 నవంబరు 7న అక్షయ నవమి శుభ వేళ బంకించంద్ర ఛటర్జీ రచించారని బలానికి, శ్రేయస్సుకు, దైవత్వానికి స్వరూపంగా మాతృభూమిని కీర్తించే ఈ గేయం.. దేశ ఐక్యత, ఆత్మగౌరవ స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణ అనతికాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా నిలిచిందన్నారు.



ఎర్రగడ్డ. డివిజన్ పరిధిలోని ప్రేంనగర్, బీ.శంకర్‌లాల్ నగర్, మెతీనగర్‌కు చెందిన ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేరారు. రాష్ట్ర వైద్యా, ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహా 300 మందికి కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్ , కార్పొరేషన్ చైర్మెన్ తాహెర్, నేతలు వెంకటరామి రెడ్డి, పార్టీలో చేరిన వారిలో ఇమ్రాన్ ఖురేషి , సూరి, ఇజాజ్, సోహెల్ తదితరులు ఉన్నారు.

## కారు గుర్తుపై ఓటు గుద్దండి.. కాంగ్రెస్‌కు తగిన బుద్ది చెప్పండి : కేటీఆర్

### 500 వందల రోజుల తరువాత మనదే అధికారం అని ప్రకటన



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు కారు గుర్తుపై ఓటు గుద్ది కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింట్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డలో శనివారం నిర్వహించిన రోడ్‌షోలో కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పేద వారికి ఇండ్లు కట్టిస్తే హైడ్రా పేరుతో వారికి నివాసం లేకుండా చేస్తున్న సందర్భం అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను మరచిపోయి తిరిగి ఓట్ల కోసం మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలుగాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఇందుకు మీ నాయకుడు, మన గోపన్న సతీమణి మాగంటి సునితా గోపీనాథ్ అత్యంత మెజార్టితో గెలిపించి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఆశీర్వధించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునితా గోపీనాథ్, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సేవకులు

### కాంగ్రెస్ నేత కంజర్ల విజయలక్ష్మి యాదవ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం, ప్రజాపాలనకు ప్రతీకగా నిలుస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజాసేవలో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజల ఆశీర్వాదాలతో గడపాలని కాంగ్రెస్ నేత కంజర్ల విజయలక్ష్మి యాదవ్ అన్నారు.తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం సనత్ నగర్ డివిజన్ శ్యామలకుంటలో కంజర్ల విజ యలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించిన పుట్టిన రోజు వేడుకల్లో మంత్రి అజారుద్దీన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడరన్ గా తీర్చిదిద్దిన అంగన్వాడీ సెంటర్ లో చిన్నారులు హ్యాపీ బర్త్ డే రేవంత్ మామ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఫ్లెక్సీలు, బొకేలు హంగు ఆర్భాటాలతో కాకుండా బస్తిలో శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ సెంటర్ ను మోడరాన్ గా తీర్చిదిద్ది వినుతంనంగా చిన్నారుల మధ్య సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరిపారు. అనంతరం చిన్నారులకు బొమ్మలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కోట నీలిమ తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.